ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
విజయ దశమి శుభాకాంక్షలు
1
శ్రీ పొట్టి శ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
గురువారం 2 అక్టోబరు 2025



నెల్లూరు నగరంలో మహిషాసురమర్దిని అలంకరణలో రాజరాజేశ్వరి అమ్మవారు

34 గ్రామాల్లో 3 నుంచి రీ సర్వే

నెల్లూరు (హరనాథపురం), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈ నెల 3 నుంచి 34 గ్రామాల్లో భూముల రీసర్వే కార్యక్రమం ప్రారంభమవుతుందని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. భూములు కలిగిన రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ తమ భూముల హద్దులు రీ సర్వే బృందానికి చూపించి రికార్డులలో తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

ఖరీఫ్ ఖతం..

రబీ దైన్యం!

కరుణించని వరుణుడు..
బీళ్లుగా భూములు

నేటి నుంచి రబీ సీజన్..
అన్నదాతలో గంపెడాశలు

8

కాకాణిపై పుస్తకం రాసినా సరిపోదు!

నోరు మూసుకుని కూర్చుంటే గౌరవంగా ఉంటుంది

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

- వివరాలు 8లో..

చెడు పై మంచి

విజయమే దశమి

- నేడు దసరా పండుగ

నెల్లూరు (సాంస్కృతికం), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : చెడుపై మంచి విజయం సాధించడానికి గుర్తుగా దేశ వ్యాప్తంగా ప్రజలు జరుపుకునే పండుగే విజయ దశమి. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణార్థం యుద్ధం చేసిన అమ్మవారు మహా నవమి నాడు మహిషాసుర సంహారం పూర్తి చేసిన సందర్భంగా దశమి నాడు లోకమంతా పండుగ చేసుకుంటుంది. జిల్లాలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజులు అమ్మవారిని రోజుకో రూపంలో కొలిచిన ప్రజలు విజయ దశమి సంబరాలకు సిద్ధమయ్యారు.

స్వాతంత్ర్య పోరాటంలోనూ..

దసరా ఉత్సవాలకు, దేశ స్వాతంత్ర్యోద్యమానికీ సంబంధం ఉంది. దుర్గాదేవిని విజయానికి ప్రతీకగా భావిస్తూ ఆంగ్లేయులపై పోరాటానికి స్ఫూర్తిగా దేవీ నవరాత్రి ఉత్సవాలను ఆనాడు దేశ ప్రజలు జరుపుకునేవారు. అలా విజయదశమి జాతీయ స్వాతంత్ర్య ఉద్యమానికి ఊతమైంది. అంతకుముందు జమిందార్ల ఆధ్వర్యంలో మాత్రమే జరిగే ఈ ఉత్సవం 1919 నుంచి సామాజిక పండుగగా మారింది. 1930లో కలకత్తా మేయర్‌గా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ సర్వజన పూజగా విజయ దశమిని ముందుండి నడిపించారు.

● ఆలయాల్లో వేడుకలు

జిల్లాలోని ఆలయాలు విజయదశమి పండుగకు ప్రత్యేకంగా ముస్తాబయ్యాయి. ఇప్పటికే దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతుండగా దసరా రోజు విశేష పూజలు, అర్చనలు, శమీ పూజ, పారువేట, నగరోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.



కలిగిరి : మహిషాసుర మర్దినిగా భద్రకాళి



బిట్రగుంట : మహిషాసుర మర్దినిగా రాజరాజేశ్వరి



ఉదయగిరిలోని శివాలయంలో మహిషాసుర మర్దినిగా పార్వతీదేవి



నెల్లూరులో పూజాసామగ్రి కొనుగోలు చేస్తున్న నగరవాసులు



అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, పక్కన బీసీ సంక్షేమాధికారి వెంకటలక్ష్మమ్మ

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది..

నిబద్ధతతో పని చేయండి : కలెక్టర్

నెల్లూరు (హరనాథపురం), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : : ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, నిబద్ధతతో పని చేయాలని మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన నూతన టీచర్లకు కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొంది ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు బీసీ సంక్షేమాధికారి వెంకటలక్ష్మమ్మ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను ఆయన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారికి నియామకపు పత్రాలు, జ్ఞాపికలు అందచేశారు. ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్‌లో ప్రభుత్వం అందించిన కోచింగ్‌ను సద్వినియోగం చేసుకుని ఉపాధ్యాయ కొలువులు సాధించటం అభినందనీయమంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి వెంకటలక్ష్మమ్మ, స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ వంశీకిరణ్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెండు నెలలపాటు జరిగిన శిక్షణలో 300 మంది పాల్గొనగా, 20 మంది మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందారు.

మహారథంపై మహామూర్తి





శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మహారథోత్సవం నేత్రపర్వంగా సాగింది. భక్తిశ్రద్ధలతో భక్తులు రథం తాళ్లతో లాగగా.. భారీ బరువైన మహారథం చకచకా ముందుకు కదిలింది. రెండు గంటల్లోనే మహారథోత్సవం ముగిసింది. మహారథంలోని శ్రీభూ సమేత మలయప్పస్వామిని దర్శించుకుని భక్తులు ఆనందపరవశులయ్యారు. మహారథానికి భారీగా హాజరైన భక్తులు రాత్రి అశ్వవాహనంలోనూ పాల్గొనడంతో మాడవీధులు భక్తులతో కళకళలాడాయి.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

నయనానందకరంగా నృత్య ప్రదర్శనలు



బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి శ్రీవారి అశ్వవాహన సేవలో నృత్యప్రదర్శనలు నయనానందకరంగా సాగాయి. తొమ్మిది రాష్ట్రాల నుంచి వచ్చిన 21 బృందాల్లోని 539 మంది కళాకారులు తమ ప్రదర్శన ద్వారా భారతీయ సాంస్కృతిక సమైక్యతను చాటి చెప్పారు. అశ్వారూఢనం, కలియుగ వేంకటేశ్వర వైభవం, మోహినీ ఘట్టం, శాస్త్రీయ నృత్యాలు, గౌడీయ నృత్యం, కథక్ నృత్యాలు అలరించాయి. ఆండాల్ పాశురాలు వంటి రూపకాలు, జగన్నాథ రథయాత్ర ఉత్సవ నేపథ్య ప్రదర్శనలు భక్తిపారవశ్యాన్ని కలిగించాయి.

- తిరుమల(కల్చరల్), ఆంధ్రజ్యోతి





శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలోని 9 షెడ్లు సర్వదర్శన భక్తులతో నిండిపోయాయి. క్యూలైన్ శిలాతోరణం సర్కిల్ వరకు వ్యాపించింది. వైకుంఠంక్యూకాంప్లెక్స్1లో 5కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులువేచి ఉన్నారు.

సోమవారం హుండీ ఆదాయం: రూ.3.77 కోట్లు
మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 73,275
తలనీలాలు సమర్పించిన వారు: 21,973

రోజంతా పవిత్ర ఘడియలే

● ఎప్పుడైనా పుష్కరిణ స్నానం చేయొచ్చన్న ఈవో



పుష్కరిణి వద్ద ఏర్పాట్లపై సూచనలిస్తున్న ఏకే సింఘాల్

తిరుమల, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): 'గురువారమంతా పవిత్ర ఘడియలే. ఎప్పుడైనా శ్రీవారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించొచ్చు. భక్తులు సంయమనంతో వ్యవహరించాలి' అని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ సూచించారు. గురువారం ఉదయం జరిగే చక్రస్నానానికి సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఆయన జేఈవో వి.వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణతో కలిసి పరిశీలించారు. వెయ్యి మంది పోలీసులు, 1300 మంది టీటీడీ విజిలెన్స్‌తో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ఈతగాళ్లు, బోటును అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. కాగా, ఉదయం 6 నుంచి 9 గంటల వరకు వరాహస్వామి ఆలయం వద్ద పుష్కరిణిలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామికి, చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనాన్ని నిర్వహిస్తారు. ఆ తర్వాత చక్రత్తాళ్వారు సహా అర్చకులు మూడు మునకలు వేసి చక్రస్నానం ముగుస్తుంది. భక్తుల కోసం పుష్కరిణిలో గ్యాలరీలు, స్నానఘట్టాలు ఏర్పాటు చేశారు.

వాహన సేవలో..

బుధవారం రాత్రి జరిగిన అశ్వవాహనసేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రాజశేఖర్‌రావు, జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి పాల్గొన్నారు. వాహనసేవ ప్రారంభ సమయంలో వీరు మలయప్పను దర్శించుకున్నారు.

దుర్గమ్మకు టీటీడీ పట్టువస్త్రాల సమర్పణ

తిరుమల(కల్చరల్), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు బుధవారం టీటీడీ తరపున పట్టువస్త్రాలను పాలకమండలి సభ్యులు సుచిత్ర ఎల్లా, నన్నపనేని సదాశివరావు, టి.జానకిదేవి, ఎ.రంగశ్రీ సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని బుధవారం గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్, మాజీ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, సినీ నటి శివాణి నగరం దర్శించుకున్నారు.

27న నిధి ఆప్‌కే నికత్

తిరుపతి(కల్చరల్), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రతి నెలా 27వ తేదీన నిధి ఆప్‌కే నికత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తిరుపతి ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ సతీష్‌కుమార్ బుధవారం తెలిపారు. ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లు, చందాదారులకు నిరంతరం అందుబాటులో ఉండాలనే లక్ష్యంలో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కడప ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ సంస్థ కమిషనర్ సి.రవితేజకుమార్‌రెడ్డి, తిరుపతి ప్రావిడెంట్ ఫండ్ సంస్థ సహాయ కమిషనర్ పి.వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో అంతర్రాష్ట్ర మహిళా ముఠా!

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మాయమాటలతో వినియోగదారులను బురిడీ కొట్టించి బంగారు నగలు, మొబైల్ ఫోన్లు అపహరించే అంతర్రాష్ట్ర మహిళా ముఠాను బుధవారం తిరుపతి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.. పోలీసు అధికారులకు అందిన సమాచారం మేరకు తిరుపతి ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో మఫ్టీలో పోలీసుల బృందాలతో నిఘా ఉంచారు. ఆర్టీసీ బస్టాండులో అనుమానాస్పద రీతిలో తిరుగుతున్న దాదాపు నలుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. ప్రయాణికులు బస్సు ఎక్కు సమయంలో రద్దీచూసి బంగారు నగలు, మొబైల్ ఫోన్లు కొట్టేస్తున్నారు. ఇప్పటి వరకు నెల్లూరు, విజయవాడ, తిరుపతి, కడప, ఒంగోలు వంటి ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం.

మత్స్యకారులకు రాయితీపై బోట్లు 8

ఏపీ మెగా డీఎస్సీ-2025 ద్వారా నియామకాలు చేపట్టడంతో నూతన ఉపాధ్యాయుల్లో ఆనందం మొదలైంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థుల్లో ఆనందం నింపుతూ జిల్లాలో 673 పోస్టులకుగాను 657 పోస్టులను భర్తీ చేశారు. వివిధ కారణాలతో 16 పోస్టుల బ్యాక్‌లాగ్‌లో ఉంచారు. ఎంపికైన వారికి ప్రత్యేక శిక్షణ అందించి జిల్లాలో టీచర్లు లేని పాఠశాలలకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ ఏడాది జరిగిన బదిలీల్లో జిల్లాలో అత్యధిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడంతో బదిలీ అయిన వారు కూడా పాత పాఠశాలల్లోనే విధులు నిర్వహిస్తున్నారు. మరికొన్ని చోట్ల డిప్యుటేషన్‌పై సమీప పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను కేటాయించి నడిపిస్తున్నారు. ప్రస్తుతం డీఎస్సీ నియామకాలు పూర్తవడంతో ఈ ఖాళీలన్నీ భర్తీ కానున్నాయి.

నూతన ఉపాధ్యాయుల్లో

సంబరం

- రేపటినుంచి అభ్యర్థులకు శిక్షణ
- బాధ్యతలు చేపట్టనున్న 657 మంది టీచర్లు



నెల్లూరు (విద్య), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 673 పోస్టులకు గాను 657 టీచర్ పోస్టులు భర్తీ చేసి ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందచేశారు. అన్ని మేనేజ్‌మెంట్లలో భర్తీ చేసిన పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్ విభాగం ఇంగ్లీష్ 83, హిందీ 18, తెలుగు 31, ఉర్దూ 5, బయాలజీ 62, మ్యాథ్స్ 64, ఫిజికల్ డైరెక్టర్లు 105, ఫిజికల్ సైన్స్ 75, సోషల్ 101 పోస్టులు భర్తీ అయ్యాయి. అలాగే ఎస్‌జీటీ తెలుగు 109, ఉర్దూ 4 పోస్టులు కలిపి 657 భర్తీ అయ్యాయి. అలాగే ఎస్‌ఏ ఇంగ్లీష్ 2, తెలుగు 1, ఉర్దూ 2, ఫిజికల్ డైరెక్టర్స్ 2, ఫిజికల్ సైన్స్ 1, సోషల్ 2, బయలాజికల్ సైన్స్ 1, హిందీ 1, ఎస్‌జీటీ తెలుగు 1, ఉర్దూ 3 పోస్టులు కలిపి మొత్తం 16 పోస్టులు క్యారీ ఫార్వర్డ్ ఖాళీలుగా మిగిలిపోయాయి. ఎంపికైన వారిలో తొలి ప్రాధాన్యతను ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు ఇచ్చేలా, అన్ని ఖాళీలను చూపకుండా 1:1 నిష్పత్తిలో నూతన ఉపాధ్యాయులు ఎంతమంది ఉంటే అన్ని పోస్టులు కౌన్సెలింగ్‌లో చూపేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

• 3 నుంచి ప్రత్యేక శిక్షణ

జిల్లాలో నూతన ఉపాధ్యాయులకు ఈ నెల 3 నుంచి 10వతేదీ వరకు ఇండక్షన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఈఓ బాలాజీరావు తెలిపారు. శిక్షణలో పాల్గొనే వారిలో స్కూల్ అసిస్టెంట్ విభాగంలో ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, తెలుగు, ఫిజికల్ ఎడ్యుకేషన్, సోషల్ సబ్జెక్ట్‌ల అభ్యర్థులతో పాటు ఎస్‌జీటీ, ఎస్‌జీటీ ఉర్దూ మీడియం అభ్యర్థులు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో హాజరు కావాలన్నారు. అలాగే స్కూల్ అసిస్టెంట్ బయాలాజికల్ సైన్స్, మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్ టీచర్లు గొలగమూడిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో హాజరవ్వాలన్నారు. ప్రతి అభ్యర్థి ఈనెల 3వ తేదీన ఉదయం 7 గంటలకు విధిగా హాజరు కావాలని, అవసరమైన దుస్తులు, షూస్, దుప్పట్లు, లేటెస్ట్ ఆండ్రాయిన్ ఫోన్, మెడిసిన్, ఇతర అవసరాలకు సంబంధించినవన్నీ తీసుకురావాలని తెలిపారు.

రైలు నుంచి జారిపడి యువకుడి మృతి



తడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రైల్లో నుంచి జారిపడి ఓ యువకుడు మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు... బుధ వారం మధ్యాహ్నం సమయంలో తడ రైల్వేస్టేషన్ రెండవ ప్లాట్‌ఫాం వద్దకు నెల్లూరు నుంచి చెన్నై వైపు వెళ్లే మెమో రైలు వచ్చి ఆగింది. ఆ సమయంలో సుమారు 35 సంవత్సరాల వయస్సు కలిగిన యువకుడు జారి రైలుకు ప్లాట్‌ఫాంకు మధ్యలో పడిపోయి తీవ్రంగా గాయ పడ్డాడు. అతడిని రైల్వే అధికారులు 108 వాహనంలో సూళ్లూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆ యువకుడు వ్యక్తి మృతి చెందాడు. మృతుడి వద్ద ఎటువంటి ఆధా రాలు లభ్యం కాలేదు. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా భావిస్తు న్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని రైల్వే జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు తెలిపారు.

జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ఊరట

ఓజిలి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసా యోత్పత్తులపై జీఎస్టీ తగ్గిం పుతో రైతులకు భారీ ఊరట లభించిందని మండ ల వ్యసాయాధికారి ఈఎస్ వరప్రసాద్ అన్నారు. సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్‌పై బుధ వారం అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. అలాగే నానో యూరి యా, నానో డీఏపీ వాడకం వల్ల లాభాలను వివరించారు. కార్యక్ర మంలో కుందాం సొసైటీ అధ్యక్షుడు పురుషోత్తంరాజు, టీడీపీ మండల కన్వీనరు గుజ్జలపూడి విజయ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పాడి వెంకట సుబ్బ య్య, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు రవీంద్రరెడ్డి, సుబ్రహ్మ ణ్యంరాజు, జయచంద్రారెడ్డి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



పోలేరమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా సుబ్బారావుతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ

నాయుడుపేట టౌన్, అక్టోబరు 1 (ఆంధ్ర జ్యోతి): పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద వెలసిన గ్రామదేవత పోలేరమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించారు. అధ్యక్షుడిగా నానాబాల సుబ్బారావు, సభ్యులుగా పి.నరోత్తమరెడ్డి, వి.మం జుల, ఎస్.బాబు, పి.సాయిశిరీషా, కె.సురేష్, బి.సుబ్బలక్ష్మి, ఆర్.హైమావతి, ఏవి.ఎస్ రవీంద్ర, సురేష్ ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎల్లవేళలా సముచితస్థానం లభిస్తుందన్నారు. కార్యక్రమం లో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో రవికృష్ణ, జనసేన నేత ఉయ్యాల ప్రవీణ్‌కుమార్, టీడీపీ నాయకులు రఫీ, నెలవల రాజేష్, పెసల కిషోర్ బాబు, కట్టా రమణారెడ్డి, ధనంజయ, అవధానం సుధీర్, గూడూరు సుధీర్‌రెడ్డి, నారాయణ, రవి, జీవీఆర్ నాయుడు, మస్తాన్, దార్ల రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



















తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు

ఏడుగురు నిందితుల అరెస్టు

- 241 గ్రాముల బంగారు, 1.5 కిలోల వెండి వస్తువులు స్వాధీనం



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు నగలు, వెండి వస్తువులు

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఏడుగురిని తిరుచానూరు పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఎంఆర్‌పల్లె పోలీసు స్టేషన్‌లో బుధవారం ఈ వివరాలను అదనపు ఎస్పీ రవి మనోహరాచ్చారి మీడియాకు వెల్లడించారు. 'పశ్చిమగోదావరి జిల్లా లక్కవరానికి చెందిన తోట శివకుమార్, తోట వరలక్ష్మి, వెంకటేష్(తిరుపతి), అజీజ్(కడప), దేవి(రైల్వే కోడూరు మండలం మాధ వరంపాడు), గాయత్రిదేవి(అనకాపల్లి), రాధాకృష్ణ(అశ్వరావు పేట) ముఠాగా ఏర్పడ్డారు. తిరుపతి, కడప, చుట్టు పక్కల జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. పగటిపూట తాళాలు వేసున్న ఇళ్లను గమనించి.. రాత్రికి దొంగతనం చేసేవారు. ఇలా సెప్టెంబరు10న అర్ధరాత్రి దాటాక మంగళం తుడా క్వార్టర్సులో గోవిందరాజులు ఇంటి తాళం పగుల కొట్టి బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు అపహరించుకుపోయారు. డీఎస్పీ ప్రసాద్ నేతృత్వంలో సీఐ సునీల్‌కుమార్, ఎస్ఐలు జగన్నాథరెడ్డి, అరుణ, సాయినాధ చౌదరి, సిబ్బంది బృందాలుగా పాత నేరస్తుల కోసం సాంకేతిక ఆధారాలతో గాలించి నిందితులను గుర్తించారు. బుధ వారం మంగళం ఆర్టీవో కార్యాలయ సమీపంలో వారిని అదుపు లోకి తీసుకున్నారు. 241 గ్రాముల బంగారు నగలు, 1.5 కిలోల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు' అని ఏఎస్పీ వివరించారు. వీరిపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు.

పీహెచ్‌సీ వైద్యుల సమ్మెబాట

- ప్రత్యామ్నాయంగా ఎస్వీఎంసీ వైద్యులతో విధులు



తిరుపతి(వైద్యం), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఏపీపీహెచ్‌సీడీఏ ఆధ్వర్యంలో జిల్లాలోని 58 పీహెచ్‌సీల పరిధిలోని వైద్యులు బుధవారం సమ్మెబాట పట్టారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. 20 శాతం సర్వీసు, పీజీ రిజర్వేషన్‌ను అన్ని బ్రాంచులకు వర్తింపజేయాలని, నోషనల్ ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలని, పని గంటలు, స్థిరమైన వారాంతపు సెలవులకు జాబ్‌చార్ట్ అమలు చేయాలని పీహెచ్‌సీ వైద్యుల సంఘం నేత హరికృష్ణ కోరారు. వీటిని నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ క్రమంలో రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. ఎస్వీ వైద్య కళాశాల నుంచి 58 మంది వైద్యులను పీహెచ్‌సీలకు పంపినట్లు డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ తెలిపారు. సమ్మె ముగిసే వరకు వీరు విధుల్లో ఉంటారన్నారు.

కారు బోల్తా పడి వెదురుకుప్పం వాసి మృతి

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ చిగురువాడ సమీపాన కారు బోల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. సీఐ చిన్నగోవిందు కథనం మేరకు..చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం కిచ్చమామానాయుడుపల్లికి చెందిన కంకలపాటి మురళి(44) కుటుంబం తిరుపతిలోని ఉంటోంది. ఇతడికి ఇద్దరు పిల్లలు. కార్వేటినగరంలో కిరాణా షాపు ఉంది. రోజూ పనులు ముగించుకుని కారులో తిరుపతికి వచ్చి వెళ్లే వారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి తిరుపతికి వస్తుండగా చిగురువాడ వద్ద స్వర్ణముఖి నది బ్రిడ్జిపై వంతెన దాటే సమయంలో టైరు పంక్చరై కారు బోల్తా పడింది. స్థానికులు గుర్తించి క్షతగాత్రుడిని రుయాకు తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య లత ఫిర్యాదు మేరకు ఎస్ఐ షేక్ షావలి కేసు నమోదు చేశారు.



మహిషాసుర మర్దినిగా కలుగోళ శాంభవి

కావలి(టౌన్), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దేవి నవరా త్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం గ్రామదేవత కలుగోళ శాంభవి మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి సింహ వాహనసేవలందుకున్నారు. శివాలయంలోని దుర్గాభ్రమరాంబ మహాకాళి అలంకారంలో, కొత్తబజారులోని వాసవీ కన్యకా పరమేశ్వరి మహిషాసురమర్ధిని అలకారంలో దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. విష్ణాలయంలోని రాజ్యలక్ష్మికి వైభవలక్ష్మి అలంకారం, వడ్డిపాలెంలోని కనకదుర్గ అమ్మవారికి మహిషాసురమర్ధిని అలం కారం చేశారు. ఆయా ఆలయాలకు భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరిం చారు.

● **తెల్లపాడులో భద్రకాళిగా...**

కలిగిరి : దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తెల్లపాడులో భద్రకాళి అమ్మవారు బుధవారం భక్తులకు మహిషాసుర మర్ధిని అలంకా రంలో దర్శనమిచ్చారు. వేదపండితులు నారాయణం రమణ దీక్షితులు, శ్రీనివాస దీక్షితులు ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత స్నపన అభిషేకములు, అష్టోత్తర, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అర్చన, దీపోత్సవం కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త జూపల్లి వెంకటేశ్వర్లు పర్య వేక్షించారు.

● **బోగోలు మండలంలో...**

బిట్రగుంట : బోగోలు మండలంలోని పలు ఆలయాల్లో శరన్నవరాత్రుల ప్రత్యేక పూజలు బుధవారం వైభవంగా జరిగాయి. విశ్వనాథరావుపేట కోదండరామస్వామి ఆలయంలో రాజరాజేశ్వరిదేవి మహిషాసురమర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బోగోలు షిరిడీ సాయి బాబా మందిరం, జ్ఞాన ప్రసునాంబ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహిషాసురమర్ధినిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.



శ్రీవారికి రథోత్సవం, అశ్వవాహన సేవ

కావలి(టౌన్), అక్టోబరు 1(ఆంధ్ర జ్యోతి): బృందావనం కాలనీలో వెలసి వున్న వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 9వ రోజు బుధవారం శ్రీవారికి ఉదయం రథో త్సవం, రాత్రి అశ్వవాహన ఉత్సవ సేవలు జరిగాయి. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీరామ్ మాల్యాద్రి పర్యవేక్షణలో టీటీడీ ఆచారపు వ్యవహారాలతో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల ముందు మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. శ్రీవారి వాహన ఉత్స వాలకు భక్తులు అడుగడునా బ్రహ్మరథం పట్టి స్వామివారిని దర్శించుకుని పూ జలు నిర్వహించారు. గురువారం ఉదయం చక్రస్నానం, ధ్వజారోహణ పూజలు జరగనున్నాయి.

దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

నెల్లూరు (సాంస్కృతికం), అక్టోబరు 1 (ఆంధ్ర జ్యోతి): దుర్గామాత ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. రాష్ట్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడుపై అమ్మవారి కరుణాకటాక్షాలు కురిపించాలని కోరుకున్నారు.

● విజయదశమిని రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని

● **ప్రముఖుల దసరా శుభాకాంక్షలు**

రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆకాంక్షించారు. రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి సాధించాలని, కూటమి ప్రభుత్వానికి ఆ జగన్మాత ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు.

● **నిజాయితీతో జీవిస్తే ఎప్పటికైనా విజయం**

నిజాయితీతో జీవిస్తే ఎప్పటికైనా విజయం వరిస్తుందని, ఇది విజయదశమి అంతరార్థమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. విజయదశమి స్ఫూర్తితో ప్రజలంతా తమ లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు. అలాగే జేసీ ఎం. వెంకటేశ్వర్లు కూడా జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

దోమల నివారణకు చర్యలు

వలేటివారిపాలెం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): వలేటివారిపాలెం పంచాయతీలో మూడు రోజులుగా దోమల నివారణకు చర్యలు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు పారిశుధ్యం పడకేసింది. దీంతో సీజనల్ జ్వరాలు ప్రారంభమయ్యాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని వైరల్ జ్వరాలు విజృంభించకముందే సర్పంచు సాధు శ్రీలత దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామంలోని బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీ, వడ్డెపాలెం, బండివారిపాలెం, గాంధీనగర్, మంగళపాలెం చిన్నపాలెం పెద్దబజారు, జెండాచెట్టువీధుల్లో దోమల నివారణకు ఫాగంగ్ చేయించారు.



వలేటివారిపాలెంలో ఫాగింగ్ చేస్తున్న సిబ్బంది

రెండు బైక్‌లు ఢీకొని ఐదుగురికి గాయాలు

● **క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి**

ఉలవపాడు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఐదుగురికి గాయాలయ్యాయి. భీమవరం చెరువు వద్ద బుధవారం ఈ ప్రమాదం జరిగింది. ఎస్ఐ అంకమ్మ తెలిపిన వివరాల మేరకు.. భీమవరంలో టీడీపీ నాయకుడు జాజుల రవి కుమార్తె వివాహానికి చాకిచర్లకు చెందిన నాయకులు మల్లికార్జున, భాస్కర్ బైక్‌పై బయలుదేరారు. భీమవరం గ్రామానికి చెందిన శేషయ్య తన ఇద్దరి కుమార్తెలు దివ్య, దీపికలతో బైక్‌పై రాజుపాలెం వైపు వెళ్తున్న క్రమంలో చెరువు మలుపు వద్ద ఎదురెదురుగా వచ్చిన రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో రెండు బైక్‌లపై ఉన్న ఐదు గురుకి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో ఉలవపాడు సీహెచ్‌సీకి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కాగా అదే భీమవరం గ్రామంలోని పార్టీ నాయకుడి కుమార్తె వివాహానికి వెళుతున్న స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి విషయం తెలియడంతో ఉలవపాడు ఆసుపత్రికి వెళి క్షతగాత్రులను పరామర్శిం చారు.

పింఛన్ల పంపిణీ

వలేటివారిపాలెం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరమని ఎంపీడీవో శంకర్‌రావు తెలిపారు. మండలంలోని పోకూరు, నూకవరం, శాఖవరం గ్రామాల్లో బు ధవారం సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేయనున్నట్లు తెలిపారు. న్నారు.

30 పోలీస్ యాక్టు మరో నెల పొడిగింపు

కందుకూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కందుకూరు నియోజకవర్గంలో 30 పోలీసు యాక్టును మరో నెలరోజులు పొడిగిస్తూ డీఎస్పీ సీహెచ్‌వీ బాల సుబ్రహ్మణ్యం బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా కొన్ని రాజకీ య పార్టీలు, సంఘాలు ఆందోళనలకు సిద్ధపడుతు న్నాయన్న సమాచారం ఉన్నందున పరిస్థితులను చక్కదిద్దేందుకు 30 పోలీసు యాక్టును అక్టోబ రు 31వరకు పొడిగించారు. పోలీసు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పట్టుబడిన పేకాటరాయుళ్లు

ఉలవపాడు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని బద్దిపూడిలో పేకాట ఆడుతున్నట్లు అందిన సమారంతో స్థానిక ఎస్ఐ అంకమ్మ తన సిబ్బంతో కలిసి మంగళవారం అర్ధరాత్రి పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.7,130 స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పేదలకు దుస్తుల పంపిణీ

కలిగిరి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకన్నపాలెంలో స్వర్ణ వందనం కుమారుడు స్వర్ణ డేవిడ్ 50వ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించ డంతోపాటు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్, వెంకన్నపాలెం గ్రామస్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

కోవూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. ప్రతీ కార్మికుడికి రెండు జతల దుస్తులు, 12 సబ్బులు, కొబ్బరినూనె సీసా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు యాకసిరి విజయ, పంచాయతీ కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచు ఇంతా మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ. 11247
వెండి కిలో ధర	రూ. 149500
వెండి ఒక గ్రాము	రూ. 153.50

లావాదేవీలు సులభతరం

● శ్రీధర్‌రావు, ఏపీఎం, బుచ్చిరెడ్డిపాలెం



బుచ్చిరెడ్డిపాలెం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మన డబ్బులు.. మన లెక్కలు యాప్‌తో పొదు పు సంఘాల్లో బ్యాంకుల లావాదేవీలు సులభత రం అవుతాయి. ఈ యాప్‌పై ఇప్పటికే పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నాం. అక్టోబరు నుంచి ఈ యాప్ అమలులోకి వస్తుందని బుచ్చిరెడ్డిపాళెం వెలుగు ఏపీఎం శ్రీధర్‌రావు తెలిపారు.

? వెలుగులో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన డబ్బులు.. మన లెక్కలు యాప్ ద్వారా సభ్యుల కు కలిగే ప్రయోజనాలు ఏమిటి.

! మనడబ్బులు.. మన లెక్కలు యాప్ ద్వారా లా వాదేవీలు సులభతరం అవుతాయి. రుణాలు పొందిన సభ్యులు తీసుకున్న రుణం, ప్రతి నెలా చెల్లించాల్సిన అసలు, వడ్డీతో సహా వాయిదాలు, చెల్లించిన మొత్తం వివరాలు నేరుగా తెలుసుకోవచ్చు. పొదుపు లీడర్లు, వీవోఏలు, సంబంధిత అధికారులతో పనిలేకుండా అన్ని విషయాలు యాప్‌లోనే ఉంటాయి.

? ఈ యాప్ గురించి సభ్యులకు అవగాహన వుందా.

! దీనిపై అవగాహన కల్పించేందుకు వెలుగు పీడీ, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, వీవోఏలు ప్రతి సంఘబంధంలో సభ్యులతో ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నాం.

? మండలంలో మొత్తం ఎన్ని సంఘబంధాలు, పొదుపు గ్రూపులు ఉన్నాయి. ఎంతమంది సభ్యులు ఉన్నారు.

! మండలంలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం 29 సంఘ బంధాలు, 947 పొదుపు గ్రూపులు ఉండగా మొత్తం 9,674 మం ది సభ్యులు ఉన్నారు.

? మన డబ్బులు, మన లెక్కలు విధానం అమల్లోకి రావడానికి ఎంత కాలం పడుతుంది.

! అక్టోబరు నెల నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సంఘబంధం, పొదుపు సభ్యులందరికీ అవగాహన కల్పించేందు కు ఉన్నతాధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

? పొదుపు సభ్యులకు నూతన విధానాలతో విలువైన ఉత్పత్తుల తయారీకి ప్రభుత్వం నుంచి రుణాలు పొందే అవకాశాలున్నాయా.

! పొదుపు మహిళల్లో ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలనే సీఎం చంద్రబాబు లక్ష్యం. దీనికి పీఎం ఈజీపీ (ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం)కింద గ్రామా ల్లోని అన్ని సామాజిక వర్గాల్లో పొదుపు మహిళలకు వ్యక్తిగత రుణాలు రూ.లక్ష నుంచి రూ.50 లక్షల వరకు 35 శాతం సబ్సిడీతో రుణాలు పొందే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది.

మహిషాసురమర్దినిగా కామాక్షితాయి

బుచ్చిరెడ్డిపాళెం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని జొన్నవాడ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహర్నవమి సందర్భంగా కామాక్షితాయి మహిషాసురమర్ధిని అలంకారంలో కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం స్వామి, అమ్మవార్లకు అభిషేకం, నవావరణ పూజలు చేశారు. రాత్రి స్వామివారికి అభిషేకము, అమ్మవారికి కాళరాత్రి మహా నవావరణ పూజలు చేశారు. గర్భాలయంలో మహిషాసురమర్ధిని అలంకారంలో కొలువుదీరిన కామాక్షితాయికి అభిముఖంగా అంతరాలయంలో అమ్మవారి ఉత్సవమూర్తిని ఉగ్ర రూపంతో మహిషాసురుడిని త్రిశూలంతో వధించిన అలంకారంతో కొలువుదీర్చి మహాకుంభం పోసి అనంతరం కొలువులు నిర్వహించారు. కామాక్షితాయికి చేసిన ప్రత్యేక అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఆలయం భక్తులతో టకిటలాడింది. కాగా గురువారం విజయదశమి సందర్భంగా శమీపూజ అనంతరం అశ్వవాహనంపై గ్రామోత్సవం, తదుపరి ఏకాంతసేవతో నవరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయని ఆలయ ఈవో ఏవీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.



బుచ్చి పెద్దూరులో పట్టాభిషేకం అలంకారంలో కోదండరాముడు

● బుచ్చి పెద్దూరులో కొలువైవున్న సీతా, లక్ష్మణ సమేత కోదండరామస్వామి ఆలయంలో కోదండరాముడు పట్టాభిషే కం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం విజవదశమితో దసరా వేడుకలు ముగియనున్నట్టు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి తెలిపారు.

● బుచ్చి రామకృష్ణానగర్‌లో కొలువైవున్న కల్యాణ వేంకటే శ్వరస్వామి ఆలయంలో స్వామి వారు రాజ్యలక్ష్మి అలంకార ములో భక్తులకు దర్శనమిచ్చారు. విజయదశమి సందర్భంగా గురువారం స్వామివారు విశేష అలంకారములో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అనంతరం స్వామివారికి శమీపూజ, పల్లకిసేవ నిర్వహిస్తారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో కన్యపూజ

పొదలకూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం కన్య పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. కాగా, లక్ష్మీపవిత్ర అనే చిన్నారి మధుర మీనాక్షి వేషధార ణలో కారెక్కి ఊరేగుతూ ఆలయానికి చేరుకుంది. ఈ దృశ్యం చూపరులను ఆకట్టుకుంది.



విశ్వశాంతి ఆశ్రమంలో...

రాపూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పెంచలకోనలోని మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. బుధవారం మహా నవమి సందర్భంగా సింహ వాహనంపై మహిషాసుర మర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నిత్య హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం మహాగణేశ లక్ష్య మోదుక హోమాన్ని విజయశ్వరీదేవి వేద పండితుల మధ్య ఘనంగా జరిపారు. అలాగే కోనలోని ఆది లక్ష్మీ అమ్మవారు ధనలక్ష్మీ అలంకరణలో దర్శనమిచారు. ఉదయం పంచామృతాభిషేకాలు, పట్టు వస్త్ర సమర్పణ, స్నపనం, ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీమహాగణేశ లక్ష మోదుక హోమం నిర్వహిస్తున్న విజయేశ్వరీదేవి

ఆ భూమి కామాక్షితాయిదే!

● 1934లో ప్రాపర్టీ రిజిస్టర్‌లో నమోదు
● జొన్నవాడ ఆలయ ఈవో వెల్లడి



విలేకరులతో మాట్లాడుతున్న ఈవో శ్రీనివాసులు రెడ్డి, పక్కన కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, శివకృష్ణ

బుచ్చిరెడ్డిపాళెం, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : జొన్నవాడ ఆలయ ఎదుట ఆర్చి పక్కన ఉన్న భూమి కామాక్షితాయి ఆలయానికి చెందిన పూలతోట భూమిగా 1934 ప్రాపర్టీ రిజిస్టర్‌లో నమోదైవుందని ఆ ఆలయ ఈవో వెంకట శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం ఆలయ కార్యాలయంలో కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, సభ్యుడు నక్కల శివకృష్ణతో కలిసి ఈఓ విలేకరులతో మాట్లాడారు. 1944లో శ్రీశైలం శివయ్య అనే వ్యక్తికి నెలకు రూ.1తో నెలబాడుగ కింద లీజుకు ఇచ్చినట్టు తెలిపారు. 1953 నుంచి బాడుగ చెల్లించకపోవడంతో అప్పటి ధర్మకర్తలు కావలి కోర్టులో 66/53 దావా వేసి ఆలయానికి ఆ బకాయి చెల్లించాలని కోరగా లీజుదారుడు చెల్లించినట్టు తెలిపారు. ఆ భూమి బీడుకావడంతో ఎవరూ పట్టించుకోక వారి కిందే వున్నట్టు తెలిపారు. 2024, మే నెలలో ఆ భూమిలో లేఔట్ వేసి ప్లాట్లు అమ్మేందుకు ప్రయత్నించగా గ్రామస్థుల అభ్యర్థన మేరకు ఆలయంలో రికార్డులు పరిశీలించి ఆ డాక్యుమెంట్లు మేరకు కావలి కోర్టులో దావా వేసి డాక్యుమెంట్లు తెచ్చి పరిశీలిస్తే ఆ రికార్డులోని పాత సర్వే నెంబరు ప్రకారం ఆ భూమి ఆలయానికి చెందినదిగా నిర్ధారించి రెవెన్యూ, పోలీసు అధికారులను కోరినట్టు తెలిపారు. కానీ సర్వే చేసిన అధికారులు ఇంకా నివేదిక ఇవ్వకపోవడంతో ఆర్డీఓ కోర్టులో కేసు వేసినట్టు తెలిపారు. 4 రోజుల క్రితం కొంతమంది ఆ భూమి చదును చేసి లేఔట్‌వేసి ప్లాట్లు వేస్తుండటంపై సీఐ, తహసీల్దారుకు ఫిర్యాదు చేసి భూమి ఎవరిదనేది తేలే వరకు ఆ భూమిలో ఎవరూ దిగకుండా తహసీల్దారు ఆదేశించినట్టు తెలిపారు. ఆ భూమి ఆలయానికి చెందినదిగా రికార్డులన్నీ సేకరించినట్టు తెలిపారు. అదే విధంగా పొదలకూరు మండలం కనుపర్తిలో అనాదీనంగా వున్న 19-57 ఎకరాల భూమి స్వాధీనం చేసుకున్నట్టు వారు తెలిపారు. కాగా, దసరా ఉత్సవాలలో లైటింగ్ డెకరేషన్ ఎంపీ, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి సహకారంతో చేపట్టడంతోపాటు వారి సూచనల మేరకు కొన్ని మార్పులతో ఖర్చులు తగ్గించినట్టు తెలిపారు. గడిచిన 15 నెలల్లో ప్రధాన ఆలయ నిధులు రూ.85 లక్షలు, అన్నదానం విరాళాలు రూ.1.21 కోట్ల నిధులు బ్యాంకులో ఫిక్సిడ్ డిపాజిట్ చేసినట్లు తెలిపారు.

'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్'తో ప్రజలకు మేలు



జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్

ముత్తుకూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పేద, మధ్యతరగతి ప్రజలకు సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌లో భాగంగా ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 ఎంతో మేలు చేస్తుందని మండల టీడీపీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ తెలిపారు. ముత్తుకూరు ప్రధాన కూడలిలో బుధవారం సాయంత్రం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా దాదాపు 83 రకాల వస్తువుల ధరలు తగ్గాయన్నారు. నిత్యావసరాలతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గడంతో పేద, మధ్య తరగతి ప్రజలలో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోంది. జీఎస్టీ 2.0తో అన్నింటా ధరలు తగ్గి సామాన్య ప్రజలకు ఊరట కలిగింది. పేద, మధ్య తరగతి ప్రజల కు స్థానిక వ్యాపారులకు, దుకాణదారులకు జీఎస్టీ 2.0ద్వారా కలిగే లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు మాచిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పల్లికొండ శీనయ్య, వేల్పుల నాగార్జున, బొలిగర్ల శ్రీనివాసులు, నడవడి ముత్యంగౌడ్, గుంజి శ్రీనివాసులు, దారా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గొలగమూడిలో...

వెంకటాచలం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొలగమూడి గ్రామంలో బుధవారం నూతన జీఎస్టీ సంస్కరణలపై టీడీపీ జిల్లా కార్యదర్శి ఈదర శ్రీనివాసులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కరపత్రాలు పంపిణీచేసి ప్రజలు, దుకాణదారులకు అవగాహన కల్పించారు. అలాగే మండల వ్యవసాయ శాఖ అధికారి హరి కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు భారీ ట్రాక్టర్ ర్యాలీ చేపట్టారు.

జీఎస్టీ తగ్గింపుపై ప్రచారం

కోవూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుపై వ్యవసాయశాఖాధికారులు పట్టణంలలో బుధవారం ప్రచారం చేపట్టారు. వ్యవసాయ శాఖ కార్యాలయం నుంచి బజారు కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వాణిజ్యశాఖ జాయింట్ కమిషనర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 300 వస్తువులపై జీఎస్టీ తగ్గించిందన్నారు. వ్యవసాయ పనిముట్లపై భారీగా జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు చేకూరనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అధికారి రమేష్‌నాయక్, తహసీల్దారు సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, వ్యవసాయాధికారులు అనిత, రజని తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన ర్యాలీ

పొదలకూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బిరదవోలు గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కె శివనాయక్ ఆధ్వర్యంలో బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతంకి వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లుపై తగ్గించడం పట్ల రైతులకు, గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి ప్రతాప్, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ (జీఎస్టీ) కె.ప్రమీల, సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాని, మండల టీడీపీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, పీఏసీఎస్ మెంబర్ కోడూరు పెంచలభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పొదలకూరు : జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎన్నికల హామీలు నెరవేరుస్తున్న ఘనత చంద్రబాబుదే..

● ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కోవూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదేనని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. స్థానిక స్త్రీశిశ సంక్షేమ శాఖ కార్యాలయంలో బుధవారం జరిగిన మెగా డీఎస్సీ విజేతల అభినందన సభలో ఆమె మాట్లాడారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో 65 మంది ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాల్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని చెప్పారు. నిరుద్యోగ యువతకు చేసిన డీఎస్సీ ప్రకటన వాగ్దానాన్ని నెరవేర్చారని, ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు మానవతా విలువల్ని నేర్పించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన వారిని ఘనంగా సన్మానించారు.

● పింఛన్ల పంపిణీ

స్థానిక గమళ్లపాలెంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఇంటింటికీ తిరిగి సామాజిక పించన్లు పంపిణీ చేశారు. పలువురు మహిళలు ఆమెకు తమ ప్రాంత సమస్యలను వివరించారు. అనంతరం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బజారు కూడలి నుంచి టీఎస్‌సీ కళాశాల వరకు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో వక్ఫ్‌బోర్డు రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఎంపీపీ పార్వతి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, కోవూరు, వేగూరు సర్పంచులు యాకసిరి విజయ, అమరావతి, టీడీపీ నాయకులు చేజర్ల వేంకటేశ్వర్లురెడ్డి, చప్పిడి శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు ఇంతా మల్లారెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, నాగారెడ్డి శ్యామ్‌సుందరరెడ్డి, యేనేటి నిరంజన్, నిమ్మల సాయికుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



జీఎస్టీ అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే, అజీజ్ తదితరులు

● కార్యకర్తకు పరామర్శ

నెల్లూరు(హరనాథపురం), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి):బుచ్చి మండలం మినగల్లులో వైసీపీ గూండాల దాడిలో గాయపడి నెల్లూరు నారాయణ వైద్యశాలలో చికిత్స పొందుతున్న పట్టా శ్రీకాంత్ అనే కార్యకర్తను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని ఆమె తెలిపారు.



కార్యకర్తను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

పెన్షన్లు పంపిణీ

రాపూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో బుధవారం టీడీపీ నాయకులు ప్రభుత్వ అధికారులతో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. రాపూరు పట్టణంలో టీడీపీ యువ నాయకులు చెన్ను అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్లను అందచేశారు. అలాగే మండలా ధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి జోరేపల్లిలో, కండలేరు, చానాయపాలెంలో తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్‌ను అందజేస్తున్న అశోక్‌రెడ్డి తదితరులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

అనంతసాగరం అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ సొసైటీ కార్యాలయంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో శైలజాకుమారి రైతులకు నిబంధనలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శాఖమూరి సుబ్బారావు, సాగరం చెరువు నీటిసంఘం అధ్యక్షుడు రాపూరు సుబ్బారెడ్డి, డైరెక్టర్లు దొమ్మరాజు సుబ్బరాయుడు, అంజయ్య, సీఈవో భక్తవత్సలబాబు, బీజేపీ అధ్యక్షుడు వల్లూరు రాజేష్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

ముగిసిన కబడ్డీ శిక్షణ శిబిరం

ఆత్మకూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక డాక్టర్ ఎస్ఆర్‌జేడీ డిగ్రీ కళాశాలలో సెప్టెంబరు 25వ తేదీ నుంచి జరుగుతున్న కబడ్డీ శిక్షణా శిబిరం బుధవారం ముగిసింది. గత నెల 20, 21 తేదీల్లో కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబచిన 14 మందిని టీమ్‌గా ఎంపిక చేసిన విషయం విదితమే. కళాశాల క్యాంపు ఇన్‌చార్జి సీహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కోచింగ్ పూర్తి చేసుకున్న క్రీడాకారులు ఈనెల 4 నుంచి 7వ తేదీ వరకు రాణి చెన్నమ్మ యూనివర్సిటీ బెల్గావి, కర్ణాటకలో జరిగే సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పీడీలు పచ్చా తిరుపతయ్య, భీమతాటి రమణయ్య, ముని తదితరులు క్రీడాకారులకు శిక్షణ ఇచ్చారు.

తిరుమలకు టీడీపీ నేతల పాదయాత్ర



పాదయాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

సంగం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాఘం గిరి ఆధ్వర్యంలో సంగం నుంచి తిరుమలకు బుధవారం పాదయాత్ర చేపట్టగా టీడీపీ నాయకులు జెండా ఊపి సాగనంపారు. రాష్ట్రంలో వర్షాలు సంమృద్ధిగా కురిసి పాడి పంటలతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ సంగం గ్రామానికి చెందిన పలువురు యువకులు ప్రతి ఏటా తిరుమలకు పాదయాత్రగా వెళతారు. అందులో భాగంగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయం నుంచి సుమారు 70 మంది యువకులు బయలుదేరి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

కొడవలూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమం టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా ఎమ్మెల్యే ఎనలేని కృషి చేస్తున్నారని టీడీపీ మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లునాయుడు అన్నారు. మండలంలోని కొడవలూరులో జీఎస్టీపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయంతో రైతులకు ఎంతో మేలు జరగనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరకటి మల్లికార్జున, కేతూ వెంకట రమణ రెడ్డి, కోవూరు వెంకీ, పంది శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు నష్టపోయాక నాటకాలా?

● మాజీ మంత్రి కాకాణి

పొదలకూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నేదురుమల్లి గ్రామంలో మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక సకాలంలో యూరియా దొరక్క అష్టకష్టాలు పడ్డారన్నారు. రైతులు ధాన్యాన్ని పుట్టి (850 కేజీలు) రూ.12వేలకు తెగనమ్ముకుంటుంటే సోమిరెడ్డి మొక్కుబడిగా అసెంబ్లీలో ప్రస్తావించి చేతులు దులుపుకున్నారన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ నాయకుడు పత కమూరి నాగయ్యను పరామర్శించారు. చీర్ల వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

సర్వే అధికారులకు సహకరించాలి

దుత్తలూరు(ఉదయగిరి), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): భూముల రీసర్వే చేపడుతున్న అధికారులకు రైతులు సహకరించి హద్దులు ఏర్పాటు చేసుకోవాలని తహసీల్దారు యనమల నాగరాజు సూచించారు. బుధవారం మండలంలోని తెడ్డుపాడు సచివాలయంలో రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపురం, తెడ్డుపాడు రెవెన్యూ గ్రామాల పరిధిలో రీసర్వే చేపడుతున్నామన్నారు. రైతులు తమ వద్ద భూఆధారిత పత్రాలతో సర్వే అధికారులకు సహకరించి హద్దులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెంచమ్మ, సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం, సర్వేయర్లు, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

నేరాలపై ప్రజలకు అవగాహన అవసరం

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రఘునాథ్ సూచించారు. బుధవారం జడదేవి గ్రామాన్ని సందర్శించిన ఆయన బస్టాండ్ సెంటర్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆస్తుల పరిరక్షణ, సైబర్ నేరాలు, రహదారి ప్రమాదాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యత, ప్రయాణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎవరికి వారుగా అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు వైద్య పరీక్షలు

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కాంచెరువులో వైద్య శిబిరం నిర్వహించారు. సీహెచ్‌వో మల్లికార్జున ఆధ్వర్యంలో స్థానిక విలేజ్ హెల్త్ క్లినిక్ ఆవరణలో మహిళ ఆరోగ్య సంరక్షణకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం అంగన్‌వాడీలు, వైద్య సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.

స్పౌజ్ పెన్షన్ల పంపిణీ

సీతారామపురం, అక్టోబర్ 1 (ఆంధ్రజ్యోతి): సామాజిక పించను తీసుకుంటూ భర్త చనిపోతే వెంటనే భార్యకు స్పౌజ్ పెన్షన్ పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా మండల కేంద్రంలోని కురవవీధిలో స్పౌజ్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, తెలుగు యువనాయకుడు వికాష్‌బాబు, మండల ముస్లిం నాయకులు షేక్ బాబు, షేక్ పెద్దగౌస్, దేవర వెంకటేశ్వర్లు, తోట ఏడుకొండలు, ఆదోని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ పంపిణీ చేస్తున్న నాయకులు

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	127
స్కిన్ చికెన్	230
స్కిన్‌లెస్	254
కోడిగుడ్ల ధర (100): 530	

వెంకటేశ్వరపురంలో చాయ్ విత్ జనసైనిక్స్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): వెంకటేశ్వరపురం ఫ్లైఓవర్ కింద బుధవారం చాయ్ విత్ జనసైనిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్త కు గుర్తింపు తీసుకువచ్చేందుకు జిల్లా పర్యవేక్షకులు, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన 53వ డివిజన్ నాయకులు దివాసం సురేష్, జిల్లా కార్యాలయం ఇన్‌చార్జి జమీర్, నాయకులు నాగరాజు, బెల్లపు సుధామాదవ్, శ్రీపతి రాము, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులను నిర్లక్ష్యం చేయడం చట్టరీత్యా నేరం

నెల్లూరు (వైద్యం), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): వృద్ధులను నిర్లక్ష్యం చేయటం చట్టరీత్యా నేరమని మై భారత్ జిల్లా యువజన అధికారి ఆకుల మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మైభారత్, పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా బుజబుజనెల్లూరులోని ఆస్థాన చిష్టియ వృద్ధుల ఆశ్రయంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు చేయూత నివ్వటం కనీస బాధ్యతని తెలిపారు. అనంతరం వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పండ్లు, బిస్కెట్‌లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏఎస్‌ఐ మహబూబ్ బాషా, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పీహెచ్‌పీ జిల్లా నాయకులు ఎస్. వేణుగోపాల్, మైభారత్ కార్యాలయం సిబ్బంది కవిత, మైథిలి, నాగచంద్రిక, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పేదలకు భరోసా సీఎం సహాయనిధి

నెల్లూరురూరల్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందని టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 65 కుటుంబాలకు రూ. 38 లక్షల నగదు చెక్కులను బుధవారం ఆయన అందచేశారు. అనంతరం మాట్లాడుతూ ఆర్థిక సమస్యతో సతమతమవుతున్న పేదలు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు సీఎం సహాయ నిధి ఎంతగానో దోహదపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో శరవేగంగా సీఎం సహాయనిధి బాధితులకు అందుతున్నదన్నారు. అనంతరం 19వ డివిజన్ పాత కాలువ కట్ట వద్ద పేద కుటుంబాలలోని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.


సీఎం సహాయనిధి చెక్కు అందచేస్తున్న గిరిధర్‌రెడ్డి

బీడీ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

నెల్లూరు (వైద్యం), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం బీడీ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో బీడీ కార్మికుల జిల్లా మహాసభ జరిగింది. ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికులకు ప్రభుత్వం ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. 1000 బీడీలు చుడితే రూ. 500 ఇవ్వాలని, ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంచాలని, ప్రతి బీడీ కార్మికుడికి రూ. 3000 పెన్షన్ అందించాలని కోరారు. అలాగే వారి పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని తెలిపారు. సీఐటీయూ రూరల్ కార్యదర్శి సుధాకర్ తదితరులు మాట్లాడారు. అనంతరం 9 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవూఫ్, షబ్బీర్, సీఐటీయూ నాయకులు శంషాద్, చాంద్‌బాషా, వాణి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్

జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ఎంతో మేలు

నెల్లూరురూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ఎంతో మేలు జరిగిందని మండల వ్యవసాయ అధికారి నాగమోహన్ తెలిపారు. బుధవారం మండలంలోని పెనుబర్తిలో సర్పంచి, ఎంపీటీసీలతోపాటు సిబ్బందితో కలిసి ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారని తెలిపారు. దీని వల్ల ట్రాక్టర్‌పై రూ. 60 వేల వరకు, రోటావేటర్లపై రూ. 10 వేల వరకు ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు. వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేసుకునే వారికి ఇది మంచి అవకాశమన్నారు.


ట్రాక్టర్‌పై ప్రచారం చేస్తున్న అధికారులు

మురుగు కాలువల్లో
వ్యర్థాల తొలగింపునకు యంత్రం

నెల్లూరు(సిటీ), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రధాన మురుగు కాలువల్లో వ్యర్థాలను తొలగించేందుకు కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు యంత్రాలను రంగంలోకి దింపారు. ఈ తరహా ఎక్స్‌కవేటర్‌ను బుధవారం జాతీయ రహదారి పక్కన ఎస్వీజీఎస్ కళాశాల మైదానం వద్దనున్న మురుగుకాలువలో వ్యర్థాలను తీసేందుకు ఉపయోగించారు. ఈ ప్రక్రియను కమిషనర్ నందన్ పరిశీలించారు. అన్నీ ప్రధాన మురుగు కాలువల్లో వ్యర్థాలను తొలగించేందుకు యంత్రాన్ని ఉపయోగించనున్నారు.


ఎక్స్‌కవేటర్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

నెల్లూరు (వైద్యం), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్‌శాఖా మంత్రి పొంగూరు నారాయణ సహకారంలో 47వ డివిజన్ రాజేంద్రనగర్‌లో సీసీ రోడ్డుకు మోక్షం లభించిందని టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్‌లో ఆయన సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతరం మాట్లాడుతూ మంత్రి సహకారంతో పలు అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ గణేష్‌కుమార్, నేతలు కల్వకుంట్ల భాస్కర్, సిద్ద కళాచారి, అద్దంకి చంద్ర, మునిశేఖర్, సుధా, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ధర్మవరం సుబ్బారావు

జయజయహే.. మహిషాసుర మర్దిని..!

- మహిషాసుర మర్దినిగా అమ్మవార్లు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- వైభవంగా కన్యపూజ
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు


విరాట్‌నగర్‌లో కాశీ అన్నపూర్ణ అలంకారంలో గాయత్రీదేవి


నగరంలోని రాజరాజేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నెల్లూరు (సాంస్కృతికం) అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం మహర్నవమి సందర్భంగా ఆయుధ పూజలు నిర్వహించారు. యంత్రాలు, షాపులు, వాహనాలు, పోలీసు ఆయుధాలను అరటి పిలకలు, మామిడితోరణాలు, పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో మార్కెట్‌లో బెల్లం, బొరుగులు, పండ్లు, పూలు, గుమ్మడి, కొబ్బరికాయలు, పప్పుల ధరలు భగ్గుమన్నాయి. వాటి కొనుగోళ్లకు జనం తరలిరావడంతో నగరంలో పలు కూడళ్లలో ట్రాఫిక్ జామ్ అయింది. దుకాణాలు కిటకిటలాడాయి.

● మహిషాసుర మర్దినిగా రాజరాజేశ్వరి

నగరంలోని రాజరాజేశ్వరి ఆలయంలో ఉదయం విశేష పూజలు, సంపుటీకరణ, చండీహోమం, పూర్ణాహుతి జరిగాయి. రాహుకాల పూజల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రికి అమ్మవారికి మహిషాసుర మర్దిని అలంకారం జరిగింది. సాయంత్రం విశేష పూలంగిసేవ, రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా మాల భవానీలు అమ్మవారికి ఇరుముడులు సమర్పించారు. రాత్రి సుహాసినీ పూజ, కలిశోద్వాసనలు జరిగాయి. ఈ కార్యక్రమాలను ఉభయకర్తలు, ఆలయ ఏసీ కోవూరు జనార్దన్‌రెడ్డి, అర్చకులు, సిబ్బంది పర్యవేక్షించారు.

● గజలక్ష్మిగా కన్యకాపరమేశ్వరి

స్టోన్‌హౌస్‌పేట కన్యకాపరమేశ్వరి ఆలయంలో కన్య పూజ వైభవంగా జరిగింది. హోమాలు, కన్య పూజలో పాల్గొనే చిన్నారులను మంగళవాయిద్యాలతో గుర్రాలపై ఊరేగింపుగా తీసుకువచ్చారు. కన్యపూజ అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. ఉత్సవమూర్తికి గజలక్ష్మి అలంకారం, మూలవర్లుకు మహిషాపుర మర్దిని అలంకారం, పూలంగిసేవ, కుంభంపోయుట, చెరుకుగడలతో ప్రత్యేక అలంకారం జరిగింది. ఈ కార్యక్రమాలను చైర్మన్ కోటగురుబ్రహ్మం, కార్యనిర్వహక చైర్మన్ షేగు. షణ్ముఖరావు, కార్యదర్శి చిరంజీవి, కోశాధికారి ఒమ్మిన జనార్దన్‌రావు, గౌరవ సలహాదాలు ఎంపీ.ఆంజనేయులు తదితరులు పర్యవేక్షించాడు.


మహిషాసుర మర్దినిగా భువనేశ్వరి అమ్మవారు

● ఇరుగాళమ్మ ఆలయంలో...

మూలాపేట ఇరుగాళమ్మ ఆలయంలో మహిషాసురమర్ధిని అలంకారం జరిగింది. ఉదయం విశేష పూజలు, చండీహోమాలు జరిగాయి. మహర్నమి సందర్భంగా అమ్మవారికి కుంభం పోశారు. రాత్రి సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. ఈ కార్యక్రమాలను ఆలయ ఈవో గిరికృష్ణ, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

● మూలస్థానేశ్వరాలయంలో...

నగరంలోని మూలాపేట మూలస్థానేశ్వరాలయంలో నవావరణ పూజలు, పూలంగిసేవ, అమ్మవారికి చండీహోమం నిర్వహించారు. మహిషాసుర మర్ధినిగా భువనేశ్వరి భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమాలను ఈవో ఏవీ.శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది పర్యవేక్షించారు.

● మహిషాసుర మర్దినిగా ద్రౌపదీదేవి

మూలాపేట శ్రీకృష్ణ ధర్మరాజులస్వామి ఆలయంలో ద్రౌపదీదేవి మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా విశేష పూజలు జరిగాయి. మూలవర్లకు విశేష అభిషేకాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తగా ఆల్తూరి గిరీష్‌రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమాలను ఈవో యూ. జానకమ్మ, సిబ్బంది పర్యవేక్షించారు.

● విరాట్‌నగర్‌లోని శ్రీమద్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అమ్మవారికి అన్నపూర్ణాదేవి అలంకారం జరిగింది. విశేష పూజలు, పూలంగిసేవలు జరిగాయి. కార్యక్రమాన్ని పట్టణ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కమిటీ పర్యవేక్షించింది.

● కోదండరామపురం మహాలక్ష్మీ ఆలయంలో ఉదయం నిత్యపూజలు, మహాలక్ష్మికి మహిషాసుర మర్దిని అలంకారం, విశేష పూజలు జరిగాయి. రాత్రి కలిశోద్వాసన జరిగింది. కార్యక్రమాలను ఆలయ పాలక మండలి అధ్యక్షుడు పత్తి నరసింహం, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

● నవాబుపేట శ్రీకృష్ణధర్మరాజులస్వామి ఆలయంలో ద్రౌపదీదేవి మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. విశేష పూజలు జరిగాయి. ఈ కార్యక్రమాలను అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కంచి జ్ఞానేంద్ర, మాజీ చైర్మన్ సాదా నాగేంద్రకుమార్, తదితరులు పర్యవేక్షించారు.

● బాలాజీనగర్ సీతారామమందిరంలో మహర్నవమి పూజలు జరిగాయి. సీతాదేవికి మహాకాళీ అలంకారం, కన్యపూజ, ధనలక్ష్మి హోమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలను సీతారామ మందిరం కమిటీ సభ్యులు వాకాటి నరసయ్య, త్యాగరాజ కల్యాణ మండపం కమిటీ పర్యవేక్షించాయి. పప్పులవీధి మహాలక్ష్మీ, సిద్ధి విఘ్నేశ్వరస్వామి ఆలయాల్లో మహిషాసుర మర్ధిని అలంకరణలు జరిగాయి.

● అయ్యప్పగుడిలో గురువాయురప్పన్ మహావిష్ణు ఆలయంలో మహార్నవమి పూజలు జరిగాయి. అమ్మవారి అలంకారం కనుల పండువగా జరిగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, తదితరులు పర్యవేక్షించారు.

వేదగిరిలో ధనలక్ష్మిగా ఆదిలక్ష్మి

నెల్లూరురూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేదగిరి క్షేత్రంలో బుధవారం ధనలక్ష్మిగా ఆదిలక్ష్మి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన ఆలయ అర్చకులు అనంతరం ప్రత్యేక అలంకరణ మందిరంలో అమ్మవారిని భక్తుల దర్శనార్థం ఉంచారు.

దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరీపై ఉండాలి

● మంత్రి నారాయణ సతీమణి రమాదేవి

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నగరంలోని పలు ఆలయాలను రాష్ట్ర పురపాలక శాఖామంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి దర్శించి పూజలు చేశారు. పణతులవారివీధిలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలోపాటు మూలాపేటలోని ఇరుకళల పరమేశ్వరి ఆలయం, శివాలయం, రాజేంద్రనగర్‌లోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరీపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సంతోషంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.


రాజరాజేశ్వరి ఆలయంలో సంగీత కచేరీ


ఇరుకళల పరమేశ్వరి ఆలయానికి పట్టుచీర తీసుకువస్తున్న మంత్రి నారాయణ సతీమణి రమాదేవి

త్వరలో వైసీపీ కనుమరుగు : నుడా చైర్మన్

నెల్లూరు (వైద్యం), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జగన్మోహన్ రెడ్డి జైలుకెళ్లటం ఖాయమని,దీంతో వైసీపీ కనుమరుగవుతుందని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి విమర్శించారు. బుధవారం నగరంలోని గుర్రాల మడుగు సంఘంలో పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని మండి పడ్డారు. చంద్రబాబు నాయుడు సమర్థత వల్ల ఇప్పుడు అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ అందుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు సాయిరాం. వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, మస్తానయ్య, రాజు, హనీఫ్, మురళీమోహన్, మంజుల, నాగమణి తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి : ఇంటూరి

కందుకూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యాలు బాగుంటాయని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని రైతుబజారు వద్ద రూ.13.28 లక్షల స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో నూతనంగా నిర్మించిన ఆధునిక టాయ్‌లెట్స్‌ను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండటంతోపాటు గ్రామీణ ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతంలో పబ్లిక్ టాయ్‌లెట్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించి అన్ని సౌకర్యాలతో వీటిని నిర్మించామన్నారు.

సాయి మందిరాల్లో నేడు విజయదశమి వేడుకలు


బాలాజీనగర్‌లో సాయిదర్బార్ ఆధ్వర్యంలో నిర్వహించిన భిక్షాటన కార్యక్రమం

నెల్లూరు (సాంస్కృతికం), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్నీ షిరిడీ సాయి మందిరాల్లో గురువారం విజయదశమి, బాబా మహాసమాధి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సామూహిక సహస్ర నామార్చనలు, సాయినచ్చరిత్ర పారాయణం, అన్నదానం నిర్వహణకు ఏర్పాటు చేశారు. నగరంలో గాంధీ నగర్ షిరిడీ సాయిమందిరం, బాలాజీనగర్ సాయిదర్బార్, చిల్డ్రన్స్ పార్కు సాయిసదన్, లక్ష్మీపురం సాయిబాబా మందిరం, ఉస్మాన్‌సాహెబ్‌పేట సాయిబాబా మందిరం, నిప్పో సెంటర్, అయ్యప్పగుడి సెంటర్‌లోని సాయి మందిరాల్లో విజయదశమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాగా నగరంలోని బాలాజీనగర్ సాయిదర్బార్ ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా బుధవారం భిక్షాటన కార్యక్రమం సాగింది. సాయి భక్తులు, మందిరం చైర్మన్ మధుసాయి ఆధ్వర్యంలో జోలె పట్టి బాలాజీనగర్, పద్మావతినగర్, ఏసీ నగర్, తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి సాయిభిక్ష స్వీకరించారు.

జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ప్రయోజనం

వలేటివారిపాలెం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గించడం వలన రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఏవో శేషారెడ్డి తెలిపారు. వలేటివారిపాలెంలో బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో బాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వ్యవసాయ పరికరాలైన ట్రాక్టర్, టైర్స్ విడిభాగాలు, బయోపెస్టిసైడ్స్, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు తదితర పరికరాలపై 12 నుంచి 5 శాతంనకు తగ్గినట్లు తెలిపారు. దీంతో వీటిపై రైతులకు భారీగా ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్‌రావు, సొసైటీ అధ్యక్షుడు గుత్తా మహేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు వలేటి నరసింహం, నాయకులు శనివారపు మాల్యాద్రి, మార్తాల సుబ్బారెడ్డి, గుత్తా కొండయ్య, వలేటి మధుసూదన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.


జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న ఏవో శేషారెడ్డి

రక్తదానం ప్రాణాలు కాపాడే పవిత్ర కార్యం

● వాక్ ఫర్ బ్లడ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఎస్పీ

కావలి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణాలను కాపాడే పవిత్ర కార్యమని డీఎస్పీ పీ.శ్రీధర్ తెలిపారు. స్థానిక రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదానాన్ని ప్రోత్సహించే పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బుధవారం రక్తం కోసం నడక (వాక్ ఫర్ బ్లడ్) కార్యక్రమాన్ని డీఎస్పీ ప్రారంభించారు. ఐఎంఏ, రోటరీక్లబ్, టీంసేవియర్స్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం, అభయం, జనవిజ్ఞానవేదిక, వాసవీ వనితాక్లబ్, పవన్‌కల్యాణ్ అభిమాన సంఘం, శ్రీలక్ష్మీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్, సంయుక్త సేవా సంస్థ, ఎన్‌సీసీ నావెల్ యూనిట్, భగత్‌సింగ్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తమ బ్యానర్లను ప్రదర్శిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ బీపీఎస్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ భవనం వరకు కొనసాగింది. రెడ్‌క్రాస్ భవనంలో డాక్టర్ జయగోపాల్ జోలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్, డాక్టర్ పాములూరు శ్రీధర్, డాక్టర్ నళినీ పద్మ, డాక్టర్ కే. మాధవరెడి, రెడ్‌క్రాస్ బాధ్యులు పాల్గొన్నారు.



వాక్ ఫర్ బ్లడ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీధర్



సంగం : మహిషాసురమర్దిని అలంకరణలో కామాక్షిదేవి



కావలి : మహిషాసురమర్దినిగా కలుగోళ శాంభవి



కావలి : మహిషాసురమర్దినిగా ఇరగాళమ్మ



ఉదయగిరి రూరల్ : వరికుంటపాడులో మహిషాసురమర్దినిగా నాగారపమ్మ

జయ జయహే మహిషాసురమర్దిని...

వైభవంగా మహర్నవమి

జిల్లాలోని ఆలయాల్లో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం మహానవమి(మహర్నవమి)ని విశేషంగా జరిపారు. అమ్మవార్లు మహిషాసుర మర్దిని అలంకరణలో దర్శనమిచ్చారు. ఉదయం ప్రత్యేక అభిషేకాలు, పూజలు, చండీ హోమాలు నిర్వహించారు. చిన్నారులకు కన్యక పూజ చేశారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. జొన్నవాడ కామాక్షితాయి, పెంచలకోన, నరసింహకొండ, కావలి కలుగోళ శాంభవి, నెల్లూరులోని రాజరాజేశ్వరి, కన్యకాపరమేశ్వరి, ఇరుకళలపరమేశ్వరి, మూలస్థానేశ్వర ఆలయాలతోపాటు పలు ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా జరిగాయి. భక్తులతోపాటు ప్రముఖులు అమ్మవార్లను దర్శించి పూజలు చేశారు.

- నెల్లూరు (సాంస్కృతికం), (ఆంధ్రజ్యోతి)







రాపూరు : పెంచలకోనలో ధనలక్ష్మిగా ఆదిలక్ష్మి, నెల్లూరు : కన్యకాపరమేశ్వరి ఆలయంలో భక్తుల కోలాటం, రాజరాజేశ్వరి ఆలయంలో పూజలు



బుచ్చిరెడ్డిపాళెం : మహిషాసురమర్దినిగా కామాక్షితాయి

CRIME NEWS

నెల్లూరులో తమిళనాడు వాసి మృతి



నెల్లూరు(క్రైం) అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యమో, ఇతర కారణాలు ఏమో... తెలియదు కానీ నెల్లూరులోని ఆర్టీసీ ప్రధాన బస్టాండులో తమిళనాడుకి చెందిన ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు, తమిళనాడుకి చెందిన మదన్‌కుమార్(45) ఉపాధి నిమిత్తం కొంతకాలం కేరళలో పని చేసి అనంతరం నెల్లూరుకి వచ్చారు. ఆర్టీసీ బస్టాండు పరిసర ప్రాంతాల్లో పనిచేస్తూ అక్కడే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం బస్టాండులో మృతి చెందాడు. మృతుడి కళ్లు, నుదిటిపై నల్లటి మచ్చలు ఉన్నాయి. సమాచారం అందుకున్న చిన్నబజారు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జీజీహెచ్‌కి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గేదెను ఢీకొన్న కారు

- డిప్యూటీ కలెక్టర్ దంపతులకు తప్పిన ప్రమాదం



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

ఉదయగిరి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉదయగిరి పట్టణ శివారున గల ఆదర్శ కాలనీ సమీపంలో 167-బీజీ జాతీయ రహదారిపై కారు గేదెను ఢీకొనడంతో డిప్యూటీ కలెక్టర్ దంపతులకు త్రుటిలో ప్ర మాదం తప్పిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకొంది. వివరా ల మేరకు.. మండలంలోని అడవి పేరంటాలమ్మ నగర్‌కు చెందిన నాదిండ్ల తిరుపతయ్య తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు నగరంలో డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్నారు. దసరా పర్వదినం సందర్భంగా కుటుంబ సమేతంగా స్వగ్రామానికి వచ్చారు. తన సతీమణితో కలిసి కారులో ఆత్మకూరులో ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు వెళుతున్నా రు. మార్గమధ్యంలో ఆదర్శ కాలనీ వద్దకు రాగానే రోడ్డుపైకి వచ్చిన గేదెను కారు ఢీకొంది. దీంతో వెంటనే కారులో బెలూన్లు తెరుచుకోవడంతో వారికి ఎలాంటి గాయాలు కాలేదు. కారు ముందుభాగం నుజ్జునుజ్జు కాగా, గేదె మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



సోమలరేగడ ఎస్సీ కాలనీవాసులకు అవగాహన కల్పిస్తున్న సీఐ

ఉదయగిరి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ ఎస్ వెంకటరావు సూచించారు. బుధవారం ఉదయగిరి మండలం కుర్రపల్లి బీసీ కాలనీ, దుత్తలూరు మండలం సోమలరేగడ ఎస్సీ కాలనీ, సీతారామపురం మండలం సంజీవరెడ్డినగర్ గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. గ్రామాల్లో ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల సంచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. అనంతరం ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, రఘునాథ్, పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు : సీఐ

ఉదయగిరి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): బాణసంచా దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఉదయగిరి సీఐ ఎస్ వెంకటరావు హెచ్చరించారు. బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉదయగిరి, దుత్తలూరు మండలాల్లో ఉన్న బాణసంచా విక్రయ, తయారీ కేంద్రాలను అగ్నిమాపక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణసంచా తయారీ, దుకాణదారులు ప్రభుత్వం సూచించిన విధివిధానాల మేరకు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి బాణసంచా తీసుకొచ్చే నిర్వాహకులు, దుకాణాలు ఏర్పాటుచేసేవారు లైసెన్సులు పొంది తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం దుకాణాల్లో బాణసంచా నిల్వలను పరిశీలించి యజమానులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, రఘునాద్, ఫైర్ అధికారి హరిబాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



బాణసంచా దుకాణంలో స్టాకును పరిశీలిస్తున్న అధికారులు

కాంట్రాక్టు ఉద్యోగాలకు 4న ఇంటర్వ్యూలు

నెల్లూరు(విద్య), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): నగరంలోని కొత్తూరులో గల పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన టీజీటీ(సంస్కృతం), అటల్ లాబ్ ఇన్‌స్ట్రక్టర్‌ల నియామకానికి ఈనెల 4న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కే. శంకరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలను కొత్తూరు డాట్ కేవీఎస్ డాట్ ఏసీ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని తెలిపారు.

7న గెస్ట్ అధ్యాపకుల పోస్టులకు..

ఉలవపాడు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు ఉలవపాడులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజికల్ డైరెక్టర్, కంప్యూటర్ అప్లికేషన్స్ పోస్టులకు గెస్ట్ అధ్యాపకులను నియమించేందుకు ఈనెల 7వ తేదీన కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ సుధారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులు పొంది, ఆసక్తిగలవారు నేరుగా ఇంటర్వ్యూకు సంబంధిత తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అభ్యర్థుల వయో పరిమితి, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలున్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్



శారదకు పింఛను నగదు పంపిణీ చేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

నెల్లూరు(హరనాథపురం), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం నగరంలోని ఈఎస్ఆర్ఎం స్కూల్ ప్రాంతంలో పంపిణీ చేశారు. గతంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేసి మూడేళ్లుగా మంచానికే పరిమితమైన పక్షవాత వ్యాధిగ్రస్థుడు సి రివెళ్ల శ్రీనివాస్(62)కి, ఒంటరి మహిళ శారదకు ఆయన పింఛను నగదును అందచేశారు. కలెక్టరే స్వయంగా తమ ఇంటికి వచ్చి పింఛన్లను అందచేయటం పట్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ నందన్, సచివాలయానికి చెందిన మోసిన, రజని తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ నాగరాజకుమారి మనుబోలులోని తూర్పు గిరిజన కాలనీలో పింఛన్లను పంపిణీ చేశారు.

ఖరీఫ్ ఖతం.. రబీ దైన్యం

- కరుణించని వరుణుడు.. బీళ్లుగా భూములు
- నేటి నుంచి రబీ సీజన్.. అన్నదాతలో గంపెడాశలు



చుక్క నీరు లేని వెంకటం పేట చెరువు



బీళ్లుగా మారిన మాగాణి భూములు

ఉదయగిరి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతలను వర్షాభావ పరిస్థితులు వెంటాడాయి. సీజన్ ప్రారంభంలోనే మెట్ట సాగుకు అవసరమైన వర్షాలు కురవలేదు. రోజూ ఆకాశం మేఘావృతమై కారుమబ్బులు కమ్ముకున్నా వరుణ దేవుడు కరుణించకుండా చుట్టపు చూపులా అలా వచ్చి ఇలా వెళ్లిపో యాడు. ప్రధానంగా ఉదయగిరి ప్రాంతంలో రైతులు వర్షాధారంగానే పంటలు సాగు చేస్తారు. అదునులో వర్షం కురకపోవడంతో ఉదయగిరి సబ్ డివిజన్‌లో 4,343 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేయాల్సి ఉండగా 2,387 ఎకరాల్లో మాత్రమే సాగైంది. చుక్కనీరు లేక నీటివనరులు నోరెళ్ల బెడుతున్నాయి. ఈ తరుణంలో అక్టోబరు నుంచి ప్రారంభం కానున్న రబీ సీజన్‌పైనే రైతులు ఆశలు పెట్టుకొని ఉన్నారు.

వెంటాడుతున్న కరువు

మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో రైతులను కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. సరైన వర్షపాతం నమోదు కాక చెరువులు, వాగులు, జలాశయాలు ఒట్టిపోయా యి. ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు మండలా ల్లోని గండిపాళెం, మర్రివూట్ల, నక్కలగండి రిజర్వాయర్ల కింద 22 వేల ఎకరాల అధికార ఆయకట్టు ఉండగా నీటి కొరతతో బీడుగా మారింది. గతంలో కరువు పరిస్థితులను అనుభవించిన రైతులు ఈ ఏడాది గంపెడాశతో ఖరీఫ్ పంటలు సాగు చేద్దామని ఆశగా ఎదురుచూశారు. అయినా వరుణుడు కరుణించకపోవడంతో భూములు బీళ్లుగా మారాయి.

వ్యవసాయం అంటేనే హడల్

రైతులు వ్యవసాయమంటేనే హడలి పోతున్నారు. పంటల సాగుకు పెట్టుబడులు భారీగా పెరగడం, తీరా పంట చేతికొచ్చిన తర్వాత గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు పంటల సాగుకు స్వస్తి పలుకుతున్నారు. ఈ ఏడాది జూన్ 1న ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలో 4,343 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేయాల్సి ఉండగా కేవలం 2,387 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. అక్టోబరు నుంచి ప్రారంభమయ్యే రబీ సీజన్‌లోనైనా వర్షాలు సమృద్ధిగా కురిసి భూములు సాగులోకి వస్తాయని రైతులు గంపెడాశతో ఎదురుచూస్తున్నారు.

ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు ఇలా..

పంట	లక్ష్యం	సాగు
వరి	1078	750
సజ్జ	945	590
మొక్కజొన్న	155	130
వేరుశనగ	295	94
పసుపు	180	164

కాకాణిపై ఒక పుస్తకం రాసినా సరిపోదు!

- నోరు మూసుకుని కూర్చుంటే గౌరవంగా ఉంటుంది : సోమిరెడ్డి

వెంకటాచలం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిన దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గాలు, అవినీతి గురించి రాయాలంటే ఒక 100 పేజీల పుస్తకం సరిపోదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రగుంట, ఇడిమేపల్లి గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. అలాగే తోటపల్లిగూడూరు మండలం సౌత్ ఆములూరులో జరిగిన పింఛన్ల పంపిణీలో సోమిరెడ్డితో కలిసి టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పింఛన్ల విషయంలో రాజీ లేకుండా ముందుకు సాగుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు భారీ ప్రయోజనాలను కల్పించారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అన్ని వ్యవస్థలను అవినీతిమయం చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు నీతి వ్యాఖ్యాలు వల్లిస్తున్నారని విమర్శించారు. అడ్డగోలుగా దోపిడీకి పాల్పడిన పెద్ద మనుషులు నోటికొచ్చినట్లు కారు కూతలు కూస్తున్నారని, నోరు అదుపులో పెట్టుకుంటే గౌరవంగా ఉంటుందని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కల్పన, ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ ముషీధర్, నేతలు బొమ్మి సురేంద్ర, రాధాకృష్ణమనాయుడు, నాగార్జున్‌రెడ్డి, రమేష్ నాయుడు, కోదండయ్యనాయుడు, సతీష్‌నాయుడు, మురళీధర్‌నాయుడు, చాట్ల వెంకటసుబ్బయ్య, వెంకటేష్, వేణు, సునీల్, రమణయ్య, వలిపి మునుస్వామి, రామకృష్ణ రెడ్డి, శ్రీనితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ బీద, ఎమ్మెల్యే సోమిరెడ్డి

వక్ఫ్ భూముల ఆక్రమణపై చర్యలు

నెల్లూరు (సాంస్కృతికం), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని సున్నీ ఇద్గాహ్ మౌజన్ సర్వీస్ ఆఫ్ జామియా మసీదుకి చెందిన విలువైన భూముల ఆక్రమణలపై ఏపీ వక్ఫ్‌బోర్డు చర్యలు తీసుకుంది. నెల్లూరు వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ నివేదిక ప్రకారం.. ముతవల్లి మొహమ్మద్ అక్షమ్ అలీ ఫారూఖీ వక్ఫ్ ఆస్తిని అక్రమంగా అమ్మకానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు తేలింది. వక్ఫ్ చట్టం ప్రకారం వక్ఫ్ ఆస్తుల అమ్మకం, బదిలీ, నేరం. సదరు అంశాన్ని బోర్డు పరిశీలించి ముతవల్లీని 10 రోజులు సస్పెండ్ చేసింది. ఈ మేరకు ఏపీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులను వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్ నోటీసు బోర్డులో అంటించారు. సంబంధిత సంస్థను, ఆస్తులను డైరెక్ట్ మేనేజ్‌మెంట్ లోకి తీసుకున్నారు. బోర్డు సీఈవో షేక్.మొహమ్మద్ అలీని విచారణ అధికారిగా నియమించారు. దినచర్య కోసం సూపరింటెండెంట్ మొహమ్మద్ హుస్సేన్‌ను ఈవోగా నియమించారు. వక్ఫ్ ఆస్తుల రక్షణే అజెండాగా పని చేస్తున్నామని, ఎవరైనా చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఛైర్మన్ అజీజ్ ఓ ప్రకటనలో తెలిపారు.

మత్స్యకారులకు రాయితీపై బోట్లు

- రాష్ట్ర మత్స్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బంగారం రాజశేఖర్

బిట్రగుంట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మత్స్యకారులకు రాయితీపై అందచేసే బోట్లతో ఆర్థికంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర మత్స్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బంగారం రాజశేఖర్ పేర్కొన్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో స్థానిక మత్స్యకారులతో బుధవారం నిర్వహించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీస్ సెక్రటరీ రాం శంకర్ నాయక్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ సురేష్‌లతో కలసి ఆయన పాల్గొన్నారు. మత్స్యకారులు జీవనోపాధికి ఇతర ప్రాంతాలకు వలస పోకుండా ఉండేలా ప్రభుత్వాలు సముద్ర చేపల వేట, రొయ్యల సాగు చేసుకునేందుకు రాయితీ అందచేస్తుందన్నారు. ఇందుకు సంబంధించి లైసెన్సులు సక్రమంగా పొందితే ప్రభుత్వ పథకాలన్నీ అందరికీ అందుతాయని తెలిపారు. సంఘాలుగా ఏర్పడి ముందుకు వస్తే సబ్సిడీలు, రుణ సౌకర్యాలు సులభంగా లభిస్తాయని అవగాహన కల్పించారు. ఆంధ్ర రాష్ట్రంలో తమిళనాడు బోట్లు అక్రమంగా చొరపడి మత్స్యసంపద దోచుకుపోతున్నాయని ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులు అధికారుల దృష్టికి తీసుకుపోయారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదించి చర్యలు తీసుకునేలా చూస్తామని అధికారులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌సీఎస్ ప్రెసిడెంట్ కొండూరు పాలిశెట్టి, మత్స్యశాఖ అధికారులు కే శాంతి, ఎస్ శ్రీనివాసులు, ఫడోస్ సురేష్, లక్ష్మీనాయక్, స్థానిక టీడీపీ నేత ఎం.నాగేశ్వరరావు, మత్స్యకార నాయకులు ఎం.గోవిందు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సెక్రటరీ రాజశేఖర్

బీఎస్ఎన్ఎల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు



నెల్లూరులో బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ర్యాలీ

నెల్లూరు (సాంస్కృతికం), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : నగరంలో బీఎస్ఎన్ఎల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి గాంధీబొమ్మ వరకు, అక్కడ నుంచి నెహ్రూ బొమ్మ మీదుగా బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వరకు ఉద్యోగులు, సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ సేవలు విస్తరించి ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 112 మారుమూల గ్రామాలకు త్వరలో 4జీ సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఆయన తెలిపారు. అతి త్వరలో జిల్లాలో బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు కూడా రాబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వే అధికారులకు సహకరించాలి

దుత్తలూరు (ఉదయగిరి), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): భూముల రీసర్వే చేపడుతున్న అధికారులకు రైతులు సహకరించి హద్దులు ఏర్పాటు చేసుకోవాలని తహసీల్దారు యనమల నాగరాజు సూచించారు. బుధవారం మండలంలోని తెడ్డుపాడు సచివాలయంలో రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపురం, తెడ్డుపాడు రెవెన్యూ గ్రామాల పరిధిలో రీసర్వే చేపడుతున్నామన్నారు. రైతులు తమ వద్ద భూఆధారిత పత్రాలతో సర్వే అధికారులకు సహకరించి హద్దులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెంచమ్మ, సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం, సర్వేయర్లు, వీఆర్వోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాకర్ల దసరా శుభాకాంక్షలు

ఉదయగిరి, (ఆంధ్రజ్యోతి): విజయదశమి పర్వదినం సందర్భంగా నియో జకవర్గ ప్రజలం దరికీ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి పర్వదినాన్ని ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

నేరాలపై ప్రజలకు అవగాహన అవసరం

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రఘునాథ్ సూచించారు. బుధవారం జడదేవి గ్రామాన్ని సందర్శించిన ఆయన బస్టాండ్ సెంటర్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆస్తుల పరిరక్షణ, సైబర్ నేరాలు, రహదారి ప్రమాదాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యత, ప్రయాణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎవరికి వారుగా అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




















చికెన్ ధరలు
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	127
స్కిన్ చికెన్	230
స్కిన్‌లెస్	254

కోడిగుడ్ల ధర (100): 530

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

లింగసముద్రం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని చినపవని లో వెలసియున్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం తెల్లవారుజామున ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివార్లకు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. అలాగే స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం భక్తులకు గరుత్మంతుని పంప్రాదం గరుడ పొంగళి అందజేశారు.


ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

మహిషాసుర మర్దినిగా కలుగోళ శాంభవి

కావలి(టౌన్), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దేవి నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం గ్రామదేవత కలుగోళ శాంభవి మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి సింహ వాహన సేవలందుకున్నారు. శివాలయంలోని దుర్గాభ్రమరాంబ మహాకాళి అలంకారంలో, కొత్తబజారులోని వాసవీ కన్యకా పరమేశ్వరి మహిషాసురమర్దిని అలకారంలో దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టు కున్నాయి. విష్ణాల యంలోని రాజ్యల క్ష్మికి వైభవలక్ష్మి అలంకారం, వడ్డిపాలెంలోని కనకదుర్గ అమ్మవారికి మహిషాసుర మర్దిని అలం కారం చేశారు. ఆయా ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

● తెల్లపాడులో భద్రకాళిగా...

కలిగిరి : దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తెల్లపాడులో భద్రకాళి అమ్మవారు బుధవారం భక్తులకు మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. వేదపండితులు నారాయణం రమణ దీక్షితులు, శ్రీనివాస దీక్షితులు ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత స్నపన అభిషేకములు, అష్టోత్తర, కుంకు మార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అర్చన, దీపోత్సవం కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త జూపల్లి వెంకటేశ్వర్లు పర్య వేక్షించారు.

● బోగోలు మండలంలో...

బిట్రగుంట : బోగోలు మండలంలో ని పలు ఆలయాల్లో శరన్నవరాత్రుల ప్రత్యేక పూజలు బుధవారం వైభవంగా జరిగాయి. విశ్వనాథరావుపేట కోదండరామస్వామి ఆలయంలో రాజరాజేశ్వరిదేవి మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బోగోలు షిరిడీ సాయి బాబా మందిరం, జ్ఞాన ప్రసునాంబ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహిషాసురమర్దినిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.

శ్రీవారికి రథోత్సవం, అశ్వవాహన సేవ

కావలి(టౌన్), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): బృందావనం కాలనీలో వెలసి వున్న వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 9వ రోజు బుధవారం శ్రీవారికి ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వ వాహన ఉత్సవ సేవలు జరిగాయి. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీరామ్ మాల్యాద్రి పర్యవేక్షణలో టీటీడీ ఆచారపు వ్యవహారాలతో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల ముందు మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కోలాటాలు ప్రత్యేక అకర్షణగా నిలుస్తున్నాయి. శ్రీవారి వాహన ఉత్సవాలకు భక్తులు అడుగడునా బ్రహ్మారథం పట్టి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం చక్రస్నానం, ధ్వజారోహణ పూజలు జరగనున్నాయి.


రథోత్సవంలో శ్రీవారు

దోమల నివారణకు చర్యలు

వలేటివారిపాలెం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): వలేటివారిపాలెం పంచాయతీలో మూడు రోజులుగా దోమల నివారణకు చర్యలు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు పారిశుధ్యం పడకేసింది. దీంతో సీజనల్ జ్వరాలు ప్రారంభమయ్యాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని వైరల్ జ్వరాలు విజృంబించకముందే సర్పంచు సాధు శ్రీలత దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామంలోని బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీ, వడ్డెపాలెం, బండివారిపాలెం, గాంధీనగర్, మంగళపాలెం చిన్నపాలెం పెద్దబజారు, జెండాచెట్టువీధుల్లో దోమల నివారణకు ఫాగంగ్ చేయించారు.


వలేటివారిపాలెంలో ఫాగింగ్ చేస్తున్న సిబ్బంది

నేతల విజయదశమి శుభాకాంక్షలు

కందుకూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు వేర్వేరు ప్రకటనల్లో విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, తూమాటి మాధవరావు, మాజీమంత్రి మానుగుంట మహీధరరెడ్డి, వైసీపీ ఇంచార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ తదితరులు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దసరా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, అమ్మవారి కృపతో ప్రజలందరి జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, విజయాలు నిండాలని ఆకాంక్షించారు.

రెండు బైక్‌లు ఢీకొని ఐదుగురికి గాయాలు

● క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఐదుగురికి గాయాలయ్యాయి. భీమవరం చెరువు వద్ద బుధవారం ఈ ప్రమాదం జరిగింది. ఎస్ఐ అంకమ్మ తెలిపిన వివరాల మేరకు.. భీమవరంలో టీడీపీ నాయకుడు జాజుల రవి కుమార్తె వివాహానికి చాకిచర్లకు చెందిన నాయకులు మల్లికార్జున, భాస్కర్ బైక్‌పై బయలుదేరారు. భీమవరం గ్రామానికి చెందిన శేషయ్య తన ఇద్దరి కుమార్తెలు దివ్య, దీపికలతో బైక్‌పై రాజుపాలెం వైపు వెళ్తున్న క్రమంలో చెరువు మలుపు వద్ద ఎదురెదురుగా వచ్చిన రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో రెండు బైక్‌లపై ఉన్న ఐదుగురుకి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో ఉలవపాడు సీహెచ్‌సీకి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కాగా అదే భీమవరం గ్రామంలోని పార్టీ నాయకుడి కుమార్తె వివాహానికి వెళుతున్న స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి విషయం తెలియడంతో ఉలవపాడు ఆసుపత్రికి వెళి క్షతగాత్రులను పరామర్శించారు.

పింఛన్ల పంపిణీ

వలేటివారిపాలెం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరమని ఎంపీడీవో శంకర్‌రావు తెలిపారు. మండలంలోని పోకూ రు, నూకవరం, శాఖవరం గ్రామాల్లో బుధవారం సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేయనున్నట్లు తెలిపారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

● ఆధునిక టాయ్‌లెట్ బ్లాక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుం టేనే ఆరోగ్యాలు బాగుంటాయని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని రైతుబజారు వద్ద రూ.13.28 లక్షల స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో నూతనంగా నిర్మించిన ఆధునిక టాయ్‌లెట్స్‌ను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండటం తోపాటు గ్రామీణ ప్రజలు అధికంగా సంచరిం చే ప్రాంతంలో పబ్లిక్ టాయ్‌లెట్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించి అన్ని సౌకర్యా లతో వీటిని నిర్మించామన్నారు. పబ్లిక్ టాయ్ లెట్స్ వినియోగించుకునేలా వ్యాపారులు ప్రజ లకు అవగాహన కల్పించటం ద్వారా పరిసరా లు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. రోడ్ల విస్తర ణలో భాగంగా షాపులు కోల్పోయిన చిన్న వ్యాపారుల కోసం త్వరలో పట్టణంలో స్మార్ట్‌బజారు ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే చేతులమీదుగా శానిటైజేషన్ కిట్లు పంపిణీ చేశారు. పట్టణం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ అందుకనుగుణంగా పారిశుధ్య కార్మికులను పెంచేందుకు గత పాలకులు ఏమాత్రం శ్రద్ధ చూపలేదని పట్టణ విస్తరణకు తగ్గట్లుగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచి కార్మికులపై పనిభారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలోని 21వ వార్డు పడమటి మంగళిపాలెంలో బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అనూష, డీఈ గణపతి, పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, జీ.మోషే, వడ్డెళ్ల రవిచంద్ర, షేక్ రఫీ, పాల్గొన్నారు.


రైతుబజారు వద్ద టాయ్‌లెట్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

● చిరువ్యాపారులకు డ్వాక్రా రుణాలు

పట్టణంలో చిరువ్యాపారులు, పేద మహిళల ఆర్థికాభివృద్ధి కోసం డ్వాక్రా రుణాలు మంజూరును వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన లోక్ కళ్యాణ్ మేళాలో ఆయన పాల్గొని డ్వాక్రా రుణాలు అందించే మెప్మా సిబ్బందికి ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రుణాలు మంజూరులో డిజిటల్ టెక్నాలజీని వినియోగించటం ద్వారా పని సరళతరం కావటంతో పాటు పారదర్శకత పెరుగుతుందన్నారు.

జీఎస్టీ తగ్గింపు రైతులకు వరం : ఏడీఏ

కావలి రూరల్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పరికరాలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు నిర్ణయం రైతులకు వరమని వ్యవసాయశాఖ ఏడీఏ నాగరాజు పేర్కొన్నారు. పట్టణంలోని ఏడీఏ కార్యాలయంలో బుధవారం జీఎస్టీ తగ్గింపుపై రైతులకు అవగాహన కల్పించేందుకు సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఊరట కలిగించే విధంగా ట్రాక్టర్ల పనిముట్లు, వ్యవసాయ పనిముట్లు, ఆక్వా రైతులు వినియోగించే పరికరాలపై జీఎస్టీ తగ్గించటం హర్షణీయమన్నారు. ఏవో లలిత మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాలకు ఉపమోగించే వస్తువులు, పనిముట్లపై గతంలో ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతంకు తగ్గించడంతో రైతులకు 7 శాతం ఆదా అయ్యిందన్నారు. అనంతరం ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.


కావలిలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

● వలేటివారిపాలెం (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గించడం వలన రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఏవో శేషారెడ్డి తెలిపారు. వలేటివారిపాలెంలో బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో బాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వ్యవసాయ పరికరాలైన ట్రాక్టర్, టైర్స్, విడిభాగాలు, బయోపెస్టిసైడ్స్, డ్రిప్ ఇరిగేషన్, స్పింక్లర్లు తదితర పరికరాలపై 12 నుంచి 5 శాతంనకు తగ్గినట్లు తెలిపారు. ఫలితంగా వీటిపై రైతులకు అన్ని పరికరాలపై భారీగా ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్‌రావు, సొసైటీ అధ్యక్షుడు గుత్తా మహేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు వలేటి నరసింహం, నాయకులు శనివారపు మాల్యాద్రి, మార్తాల సుబ్బారెడ్డి, గుత్తా కొండయ్య, వలేటి మధుసూదన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.


వలేటివారిపాలెంలో జీఎస్టీ తగ్గింపుతో రైతులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్న ఏవో శేషారెడ్డి


విజయదశమి శుభాకాంక్షలు
ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత
అపర భగీరధుడు... నిత్య కృషీవలుడు...
రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖామాత్యులు
గౌ.శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారికి
విజయదశమి శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
కేతా వేణుగోపాల్‌రెడ్డి
ఎమ్‌పిపి ఆత్మకూరు
గొట్టిగుండాల బుజ్జిరెడ్డి
ఏఎమ్‌సి వైస్ ఛైర్మన్, ఆత్మకూరు
కంచర్ల మాధవి
ఏపిఐఐసి డైరెక్టర్
కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు
టీడీపీ సీనియర్ నాయకులు
ఆత్మకూరు
తూమాటి శశిధర్‌రెడ్డి
టీడీపీ మండల ప్రధాన
కార్యదర్శి, బట్టేపాడు
యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి
మాజీ సర్పంచ్
రామస్వామిపల్లి
వల్లూరు వెంకటరమణారెడ్డి
టీడీపీ సీనియర్ నాయకులు
మహిమలూరు
గద్దె వీరరాఘవులు
టీడీపీ సీనియర్ నాయకులు
వాసిలి
యస్.డి.నాయబ్ రసూల్
టీడీపీ సీనియర్ నాయకులు
నాగులపాడు
రామిరెడ్డి మోహన్‌రెడ్డి
టీడీపీ సీనియర్ నాయకులు, రావులకొల్లు
మెంతెం విష్ణువర్ధన్‌రెడ్డి
టీడీపీ సీనియర్ నాయకులు, రామస్వామిపల్లి

రక్తదానం ప్రాణాలు కాపాడే పవిత్ర కార్యం

కావలి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణాలను కాపాడే పవిత్ర కార్యమని డీఎస్పీ పీ.శ్రీధర్ తెలిపారు. స్థానిక రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదానాన్ని ప్రోత్సహించే పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బుధవారం రక్తం కోసం నడక (వాక్ ఫర్ బ్లడ్) కార్యక్రమాన్ని డీఎస్పీ ప్రారంభించారు. ఐఎంఏ, రోటరీక్లబ్, టీంసేవియర్స్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం, అభయం, జనవిజ్ఞాన వేదిక, వాసవీ వనితాక్లబ్, పవన్‌కల్యాణ్ అభిమాన సంఘం, శ్రీలక్ష్మీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్, సంయుక్త సేవా సంస్థ, ఎన్‌సీసీ నావెల్ యూనిట్, భగత్‌సింగ్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తమ బ్యానర్లను ప్రదర్శిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ బీపీఎస్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ భవనం వరకు కొనసాగింది. రెడ్‌క్రాస్ భవనంలో డాక్టర్ జయగోపాల్ జోలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్, డాక్టర్ పాములూరు శ్రీధర్, డాక్టర్ నళినీ పద్మ, డాక్టర్ కే. మాధవరెడ్డి, రెడ్‌క్రాస్ బాధ్యులు పాల్గొన్నారు.

30 పోలీస్ యాక్టు మరో నెల పొడిగింపు

కందుకూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కందుకూరు నియోజకవర్గంలో 30 పోలీసు యాక్టును మరో నెలరోజులు పొడిగిస్తూ డీఎస్పీ సీహెచ్‌వీ బాల సుబ్రహ్మణ్యం బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా కొన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు ఆందోళనలకు సిద్ధపడుతున్నాయన్న సమాచారం ఉన్నందున పరిస్థితులను చక్కదిద్దేందుకు 30 పోలీసు యాక్టును అక్టోబరు 31వరకు పొడిగించారు. పోలీసు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పట్టుబడిన పేకాటరాయుళ్లు

ఉలవపాడు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని బద్దిపూడిలో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారంతో స్థానిక ఎస్‌ఐ అంకమ్మ తన సిబ్బంతో కలిసి మంగళవారం అర్ధరాత్రి పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.7,130 స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పేదలకు దుస్తుల పంపిణీ

కలిగిరి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకన్నపాలెంలో స్వర్ణ వందనం కుమారుడు స్వర్ణ డేవిడ్ 50వ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతోపాటు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్, వెంకన్నపాలెం గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు వైద్య పరీక్షలు

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వస్థ్ నారీ- సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కాంచెరువులో వైద్య శిబిరం నిర్వహించారు. సీహెచ్‌వో మల్లికార్జున ఆధ్వర్యంలో స్థానిక విలేజ్ హెల్త్ క్లినిక్ ఆవరణలో మహిళ ఆరోగ్య సంరక్షణకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం అంగన్‌వాడీలు, వైద్య సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ. 11247
వెండి కిలో ధర	రూ. 149500
వెండి ఒక గ్రాము	రూ. 153.50

కామిరెడ్డిపాడు సర్పంచు మృతికి సంతాపం

అనంతసాగరం అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కామిరెడ్డిపాడు సర్పంచు బుట్టి భారతమ్మ(60)బుధవారం మృతి చెందారు. ఆమె అంత్య క్రియలు గురువారం స్వగ్రామంలో జరుగనున్నాయి. ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్, ఈవోపీఆర్డీ రామచంద్రయ్య, సచివాలయ ఉద్యోగులు ఆమె మృతికి సంతాపం వ్యక్తంచేశారు.

ప్రజాశ్రేయస్సుకే జీఎస్టీ సంస్కరణలు : ఎమ్మెల్యే కాకర్ల



వింజమూరులో ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్



సంగంలో జీఎస్టీ తగ్గింపుపై ప్లకార్డులను ప్రదర్శిస్తున్న అధికారులు, నాయకులు

వింజమూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు చేపట్టినట్లు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం వింజమూరు పట్టణంలోని పాత బస్టాండు సెంటర్ నుంచి కొత్త బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ట్రాక్టర్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతన్నల రైతురథం ట్రాక్టర్‌పై రూ.1.20 లక్షలు తగ్గినట్లు తెలిపారు. గతంలో ఉన్న 18 శాతాన్ని 5శాతం వరకు జీఎస్టీ తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. ముఖ్యంగా జీఎస్టీ 2.0తో నిత్యావసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలకు, చిన్నారులకు సంబంధించిన వస్తువులపై జీఎస్టీ భారీగా తగ్గిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే కాకర్ల లబ్ధిదారులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులుయాదవ్, సర్పంచ్ నల్లగొండ సృజన, సీనియర్ నాయకులు, బీజేపీ, జనసేన మండల కన్వీనర్లు, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

● **ఆత్మకూరు:** స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణలో బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వంచారు. అనంతరం ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు పద్మజ మాట్లాడుతూ కొత్త జీఎస్టీ విధానం రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ అధ్యక్షుడు సుంకర పెంచల చౌదరి, మండల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

● **ఉదయగిరి:** మండలంలోని అప్పసముద్రం, గుడినరవ రైతుసేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ జీఎస్టీ సంబరాలు నిర్వహించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో ట్రాక్టర్లతో ర్యాలీ చేపట్టి జీఎస్టీపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం సాగులో ఉన్న పంటలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

● **అనంతసాగరం:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ అనంతసాగరంలో కూటమి నాయకులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జీఎస్టీ తగ్గించిన వస్తువుల వివరాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి సుబ్బారావు, రాపూరు సుబ్బారెడ్డి, వల్లూరు రాజేష్‌రెడ్డి, ఖాసీంబాషా, ప్రభాకర్‌నాయుడు, పాల్గొన్నారు.

● **సంగం:** ఎన్డీయే ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై అవగాహన కల్పిస్తూ టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో రైతులు బుధవారం మండల పరిషత్ కార్యాలయం నుంచి ముంబాయి జాతీయ రహదారి వరకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలపై నాయకులు, అధికారులు, రైతులు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దారు సోమ్లానాయక్, ఇన్‌చార్జి ఎంపీడీవో రఘురామయ్య తగ్గించిన జీఎస్టీతో కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో శశిధర్, ఇతర అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

తిరుమలకు టీడీపీ నేతల పాదయాత్ర



తిరుమల పాదయాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

సంగం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాఘం గిరి ఆధ్వర్యంలో సంగం నుంచి తిరుమలకు బుధవారం పాదయాత్ర చేపట్టగా టీడీపీ నాయకులు జెండా ఊపి సాగనంపారు. రాష్ట్రంలో వర్షాలు సంమృద్ధిగా కురిసి పాడి పంటలతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ సంగం గ్రామానికి చెందిన పలువురు యువకులు ప్రతి ఏటా తిరుమలకు పాదయాత్రగా వెళతారు. అందులో భాగంగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయం నుంచి సుమారు 70 మంది యువకులు బయలుదేరి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుష్ట సంహారిణి మహిషాసురమర్దిని



తూర్పురొంపిదొడ్లలో సిద్ధిధాత్రి అలంకరణలో మానసాదేవి

ఉదయగిరి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని పార్వతీపరమేశ్వర, బాలాజీనగర్, సంతానలక్ష్మి, మండలంలోని గండిపాళెం నాగారప్పమ్మ ఆలయాల్లో అమ్మవారు మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.

● వరికుంటపాడు (ఉదయగిరి రూరల్): మండలంలోని తూర్పురొంపిదొడ్లలో మానసాదేవి అమ్మవారు సిద్ధిధాత్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే వరికుంటపాడులోని నాగరప్పమ్మ అమ్మవారు మహిషాసురమర్దిని అలంకరణలో దర్శనమిచ్చారు.

● **సంగం:** స్థానిక సంగమేశ్వరాలయంలో కామాక్షిదేవి బుధవారం రాత్రి మహిషాసురమర్ధిని అలంకారంలో దర్శనమిచ్చారు. పాలేటి గంగమ్మ ఆలయంలో గంగమ్మ తల్లి మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకీసేవ నిర్వహించారు.

స్పౌజ్ పెన్షన్ల పంపిణీ



స్పౌజ్ పెన్షన్ పంపిణీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

సీతారామపురం, అక్టోబర్ 1 (ఆంధ్రజ్యోతి): సామాజిక పింఛను తీసుకుంటూ భర్త చనిపోతే వెంటనే భార్యకు స్పౌజ్ పెన్షన్ పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని సొసైటీ చైర్మన్ సోమన బోయిన రాజశేఖర్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా మండల కేంద్రంలోని కురవవీధిలో స్పౌజ్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, తెలుగు యువనాయకుడు వికాష్‌బాబు, మండల ముస్లిం నాయకులు షేక్ బాబు, షేక్ పెద్దగౌస్, దేవర వెంకటేశ్వర్లు, తోట ఏడుకొండలు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

అనంతసాగరం అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ సొసైటీ కార్యాలయంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో శైలజాకుమారి రైతులకు నిబంధనలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శాఖమూరి సుబ్బారావు, సాగరం చెరువు నీటిసంఘం అధ్యక్షుడు రాపూరు సుబ్బారెడ్డి, డైరెక్టర్లు దొమ్మరాజు సుబ్బరాయుడు, అంజయ్య, సీఈవో భక్తవత్సలబాబు, బీజేపీ అధ్యక్షుడు వల్లూరు రాజేష్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.


ముగిసిన కబడ్డీ శిక్షణ

ఆత్మకూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక డాక్టర్ ఎస్‌ఆర్‌జేడీ డిగ్రీ కళాశాలలో సెప్టెంబరు 25వ తేదీ నుంచి జరుగుతున్న కబడ్డీ శిక్షణా శిబిరం బుధవారం ముగిసింది. గత నెల 20, 21 తేదీల్లో కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబచిన 14 మందిని టీమ్‌గా ఎంపిక చేసిన విషయం విదితమే. కళాశాల క్యాంపు ఇన్‌చార్జి సీహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కోచింగ్ పూర్తి చేసుకున్న క్రీడాకారులు ఈనెల 4 నుంచి 7వ తేదీ వరకు రాణి చెన్నమ్మ యూనివర్సిటీ బెల్గావి, కర్ణాటకలో జరిగే సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పీడీలు పచ్చా తిరుపతయ్య, భీమతాటి రమణయ్య, ముని తదితరులు క్రీడాకారులకు శిక్షణ ఇచ్చారు.



కల్కిగా కలియుగనాథుడు

● నేటి చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి



శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో బుధవారం కలియుగనాథుడైన శ్రీవేంకటేశ్వరస్వామి గుర్రమెక్కి, కల్కిగా దర్శనమిచ్చారు. రాత్రి జరిగిన అశ్వవాహనంపై సెంటుజాజి, మల్లి, కనకాంబరం, కురువేరు మాలలను ధరించి మాడవీధుల్లో ఊరేగి దర్శనమిచ్చారు మలయప్ప. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాల భజనలు, కోలాటాలు, జీయంగార్ల వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ చివరివాహనమైన అశ్వవాహనం కోలాహలంగా జరిగింది. దీంతో వాహన సేవలు ముగిశాయి. కాగా, ఉదయం మహారథంపై అమ్మవార్ల సమేతంగా శ్రీవారు ఊరేగారు. గురువారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తవుతాయి.

- తిరుమల, ఆంధ్రజ్యోతి







తిరుపతి వేదికగా 8, 9 తేదీల్లో
సహకార జాతీయ సదస్సు

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): సహకారరంగాన్ని బలోపేతం చేయడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి ఈనెల 8, 9 తేదీల్లో తిరుపతిలోని హోటల్ తాజ్ వేదికగా జాతీయస్థాయి సదస్సు జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆతిథ్యమిచ్చే ఈ సదస్సుకు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆశిష్‌కుమార్, అడిషనల్ చీఫ్ సెక్రటరీ సిద్ధార్థజైన్‌తో పాటుసహకార శాఖ కార్యదర్శులు, సహకార సంఘ రిజిస్ట్రార్లు, కేంద్రం, వివిధ రాష్ట్రాల్లోని సహకార రంగాలకు చెందిన అధికారులు, ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ నెల 7న డెలిగేట్లు తిరుపతికి చేరుకోనున్నారు. ఈ సదస్సు కోసం కలెక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో కమిటీని నియమించారు.

కొన్ని చోట్ల సహాయ నిరాకరణ

● సచివాలయాలకు వచ్చిన పెన్షన్‌దారులు
● మరికొన్ని చోట్ల ఆలస్యంగా పంపిణీ
● 2,49,344 మందికి పింఛన్ల అందజేత




శ్రీనివాసపురంలో లబ్ధిదారులకుపింఛన్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్ - తిరుపతిలో ప్లకార్డు చూపుతూ పింఛను అందిస్తున్న ఉద్యోగి

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): తమ నిరసనలో భాగంగా కొన్ని చోట్ల సచివాలయ ఉద్యోగులు బుధవారం పింఛన్ల పంపిణీకి సహాయ నిరాకరణ చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలని వారం రోజులుగా వీరు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఏపీవీడబ్ల్యూఎస్‌ఈ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు కొన్ని చోట్ల ఉద్యోగులు క్షేత్రస్థాయిలో పింఛన్లను పంపిణీ చేయలేదు. ఉదయం పది గంటలైనా ఉద్యోగులు రాకపోవడంతో పింఛనుదారులు కొన్ని ప్రాంతాల్లో కార్యాలయాలకు వెళ్లారు. అక్కడే వీరికి పింఛన్లు అందజేశారు. దీనిపై పుత్తూరు పట్టణం ఆరేటమ్మ కాలనీ పరిధిలోని సచివాలయ సిబ్బందిపై టీడీపీ నేత గాలి జీవరత్నం నాయుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. 'పెన్షన్ పంపిణీ చేయమని చెబితే అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేవారు కదా. లబ్ధిదారులను కార్యాలయాలకు పిలిపించి ఇబ్బందులకు ఎలా గురిచేస్తారు? ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారు' అంటూ ఆయన మండిపడ్డారు. అత్యధిక ప్రాంతాల్లో ఉద్యోగులు ఇళ్లకే వెళ్లి పింఛన్లు అందించారు. ఇక, వెంకటగిరి, సూళ్ళూరుపేట, గూడూరు, నాయుడుపేట, పుత్తూరు మున్సిపాలిటీల్లో ఉదయం 10గంటల తర్వాత పింఛన్లు పంపిణీ చేశారు. చాలాచోట్ల నల్లబ్యాడ్జీలు ధరించి సచివాలయ ఉద్యోగులు పింఛన్లు పంపిణీ చేశారు. ఇంటింటి సర్వే, పింఛన్ల పంపిణీ తమకు అప్పగించొద్దంటూ అధికారులకు వినతిపత్రాలను అందించారు. తిరుపతి కార్పొరేషన్‌లోని కొందరు సచివాలయ ఉద్యోగులు పింఛన్ల పంపిణీ సందర్భంగా ఇంటింటిసర్వే నుంచి విముక్తి కల్పించండంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. మొత్తమ్మీద జిల్లాలో 2,62,995 మందికి గాను బుధవారం రాత్రి 7 గంటల వరకు 2,49,344 మందికి (94.81 శాతం) పింఛన్లను పంపిణీ చేశారు. రాష్ట్రంలో జిల్లాకు మూడో స్థానం దక్కింది. తిరుపతి రూరల్ శ్రీనివాసపురం పంచాయతీలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, నాయకులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

నౌకా నిర్మాణ కేంద్రానికి స్థల పరిశీలన


వాకాడు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): వాకాడు మండలం తూపిలిపాళెం సముద్రతీరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మించనున్న నౌకా నిర్మాణ కేంద్రానికి అవసరమైన భూములను సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీన ఆధ్వర్యంలో కేంద్ర బృందం బుధవారం పరిశీలించింది. నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేయనున్న భూముల మ్యాప్‌ను పరిశీలించారు. పూర్తి వివరాలతో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నట్లు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఇక్బాల్ సయ్యద్, డిప్యూటీ తహసీల్దారు రఫీ సయ్యద్, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



తూపిలిపాళెం సముద్రతీరంలో మ్యాప్‌ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీన, కేంద్ర బృందం










చిల్లకూరు: మహిషాసురమర్దిని అలంకారంలో ముత్యాలమ్మ


గూడూరు: కాత్యాయనీదేవి అలంకారంలో నారాయణమ్మ



రాజరాజేశ్వరి అలంకారంలో సూళ్లూరుపేట చెంగాళమ్మ - అమ్మవారికి సారె తీసుకెళ్తున్న పోలీసులు


నాయుడుపేట: మహిషాసుర మర్దిని అలంకారంలో మూకాంబికాదేవి


వెంకటగిరి: మహిషాసురమర్దిని అలంకారంలో కాత్యాయనీదేవి

ఆకట్టుకున్న అమ్మవార్ల అలంకారాలు

సూళ్లూరుపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అభిషేకం చేసి అమ్మవారి మూలవిరాట్‌ను పుష్పాలతో అలంకరించారు. ఈ సందర్భంగా చండీయాగం వైభవంగా నిర్వహించారు. పోలీసుశాఖ నుంచి సీఐ మురళికృష్ణ-మోహిని సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం ఎస్‌ఐలు బ్రహ్మనాయుడు, అణు కొండపనాయుడు, అజయ్‌కుమార్, మాధవి దంపతులు, సిబ్బంది పోలీసుస్టేషన్ నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సారె సమర్పించారు. అలంకారానికి ముద్దలూరు మురళికృష్ణ, అనిత, చండీయాగానికి అత్రంబాకం దొరబాబు రెడ్డి, సుహాసిని దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

నాయుడుపేట: పట్టణంలోని మూకాంబికాదేవి, పోలేరమ్మ, అంకమ్మ, మానసాదేవి, దుర్గాదేవి అమ్మవార్లు మహిషాసుర మర్దిని అలంకరణలో దర్శనమిచ్చారు.

గూడూరు: స్థానిక సాయిసత్సంగ నిలయంలోని విజయదుర్గాదేవి ఉపపీఠంలో అమ్మవారిని, బజారుకలశం వద్ద అమ్మవారిని, రాజరాజేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారిని, ధర్మరాజస్వామి ఆలయంలోని ద్రౌపదిదేవిని, గంగమ్మ ఆలయంలో అమ్మవారిని మహిషాసురమర్దిని అలంకారంలో, కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని చాముండేశ్వరిదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

చిల్లకూరు: మండలంలోని తూర్పుకనుపూరు గ్రామంలో వెలసిన ముత్యాలమ్మను మహిషాసురమర్దినిగా అలంకరించి పూజలు నిర్వహించారు. అర్ధరథంపై ఉంచి గ్రామోత్సవం జరిపారు. కలవకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదిలక్ష్మీదేవిని ధనలక్ష్మీదేవిగా అలంకరించి పూజలు చేశారు.

డక్కిలి: మండలంలోని దేవునివెల్లంపల్లి స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి ఆలయంలో పార్వతీదేవి మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

వెంకటగిరి టౌన్: పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరికి శయన అలంకారం, మూలవిరాట్‌కు రజత కవచ, కర్ణకమ్మ వీధిలోని హరహర క్షేత్రంలో కాత్యయనీదేవికి మహిషాసుర మర్దిని అలంకారం, వెంకటేశ్వర స్వామికి కల్కి అవతారం, మందనాంచరేశ్వరికి కనకదుర్గాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

కోట: గూడలిలోని రామలింగ చాముండేశ్వరి అమ్మవారిని, కోటలోని దుర్గాదేవి, వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.


వెంకటగిరి: వాసవి కన్యకాపరమేశ్వరికి శయన అలంకారం



గూడూరు: చాముండేశ్వరిదేవి అలంకారంలో కన్యకాపరమేశ్వరి


కోట: మహిషాసురమర్దిని అలంకారంలో దుర్గాదేవి


కోట: మహిషాసురమర్దిని అలంకారంలో చాముండేశ్వరి


గూడూరు: కాత్యాయనీదేవి అలంకారంలో నారాయణమ్మ


డక్కిలి: మహిషాసురమర్దిని అలంకారంలో పార్వతీదేవి


కోట: మహిషాసుర మర్దిని అలంకారంలో కన్యకా పరమేశ్వరి

జీఎస్టీ తగ్గుదలతో రైతులకు మేలు: విజయశ్రీ

నాయుడుపేట టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయోత్పత్తులపై జీఎస్టీ తగ్గింపుతో రైతులకు మేటు జరుగుతుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి ఏఎంసీ గోదాం వరకు ట్రాక్టర్‌తో జీఎస్టీపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి వెన్నెముక లాంటి రైతన్నలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత నివ్వడం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.ప్రసాద్‌రావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి దశరధరామిరెడ్డి, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, ఏపీఎంఐపీ పీడీ చిన్నరెడ్డప్ప, జిల్లా కార్యాలయ ఏడీఏ ధనంజయరెడ్డి, నాయుడుపేట ఏడీఏ నాగార్జునసాగర్, వ్యవసాయశాఖ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో ట్రాక్టర్‌ను నడుపుతున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

దసరా సందడి

గూడూరు, అక్టోబరు 1 (ఆంధ్ర జ్యోతి): పట్టణంలో బుధవారం పండుగ సందడి నెలకొంది. గురువారం విజయదశమి కావ డంతో అమ్మవారికి, వాహనాలకు పూజలు జరిపేందుకు అవసరమైన పూజాసామగ్రి కొనుగోలు చేసేం దుకు వచ్చిన ప్రజలతో ప్రధాన కూడళ్లు రద్దీగా మారాయి. గుమ్మడి కాయలు, టెంకాయలు, బొరుగులు, పూలు, పండ్లు, అరటి పిలకలు కొనుగోళ్లతో దుకాణాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పట్టణం లోని వివిధ అమ్మవార్ల ఆలయాల్లో విజయదశమి సందర్భంగా గ్రామోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పలు ఆలయాలను విద్యుద్దీపాలంకరణతో ముస్తాబు చేశారు.

వీఆర్‌ఏలకు చీరల పంపిణీ


వీఆర్‌ఏలకు చీరలు పంపిణీ చేస్తున్న తహసీల్దారు జయజయరావు

కోట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కోట తహసీల్దారు కార్యాలయంలో బుధవారం దసరా పండుగను పురస్కరించుకొని తహసీల్దారు కటారి జయజయరావు తన సొంత ఖర్చుతో మహిళా వీఆర్‌ఏలకు చీరలు పంపిణీ చేశారు. డిప్యూటీ తహసీల్దారు అల్లం మల్లికార్జునరావు పాల్గొన్నారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

నాయుడుపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఈఏపీటీవో) పిలుపు మేరకు ఈనెల 7వ తేదీన చేపట్టనున్న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం నాయుడుపేటలో కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఈఏపీటీవో నాయకులు వెంకటరావు, బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పోలేరమ్మకు పొంగళ్లు



డక్కిలి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంబులూరులో గ్రామశక్తి పోలేరమ్మకు గ్రామస్తులు పొంగళ్లు పెట్టారు. నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహంచారు. ఏటా పంటలు బాగా పండితే గ్రామస్తులు అమ్మవారికి పొంగళ్లు పెట్టడం ఆనవాయితీ. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసిన పంటలు సమృద్ధిగా పండిన క్రమంలో గ్రామస్తులు అమ్మవారికి తమ కృతజ్ఞత భావాన్ని వ్యక్తపరుస్తూ నైవేద్యంగా పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.

సూపర్ జీఎస్టీతో సూపర్ సేవింగ్స్

దొరవారిసత్రం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్ సేవింగ్స్ ఇచ్చిందని ఎంపీడీవో గోవర్ధన్ అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో రైతులకు జరిగే మేలు గురించి బుధవారం వేణుంబాకలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులతో కలిసి ట్రాక్టర్లతో గ్రామంలో ర్యాలీ చేశారు. అలాగే నెలబల్లి గ్రామంలో వ్యవసాయశాఖ అధికారులు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో సూళ్లూరుపేట ఏఎంసీ డైరెక్టర్ షబ్బీర్, వ్యవసాయాశాఖ ఏఈవో గవాస్కర్, ఎంపీఈవో గ్రేస్, రైతులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన

బాలాయపల్లి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని కామకూరు, హస్తకావేరి గ్రామాల్లో సూపర్ సీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అనసూయ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గించి ధరలు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుందన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

గూడూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికీ త్వరలోనే నూతన పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుందని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక రాణిపేటలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, ఆరికట్ల మస్తాన్ నాయుడు, అబ్దుల్‌రహీం, బిల్లు చెంచురామయ్య, ఇశ్రాయిల్ కుమార్, పెంచలయ్య, నరసింహులు, కృష్ణకుమారి, తిరుపాల్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని చెన్నూరులో నూతనంగా మంజూరైన పింఛన్లను తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి లబ్ధిదారులకు అందజేశారు. అల్లూరు కరుణాకర్‌రెడ్డి, హేమకుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణయ్య, శ్యామల, శైలజ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి టౌన్: పట్టణంలోని 19వ వార్డులో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పింఛన్లు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ పులికల్లు విశ్వనాథం, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు.

దొరవారిసత్రం: మండలంలోని మావిళ్ళపాడు గ్రామంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ ఫింఛన్లు పంపిణీ చేశారు. తహసీల్దారు శైలాకుమారి, ఎంపీడీవో గోవర్ధన్, టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు నాయుడు, ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


గూడూరు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే పాశిం

బస్సు - ఆటో ఢీ

కోట, అక్టోబరు 1 (ఆంధ్ర జ్యోతి): బస్సు - ఆటో ఢీకొన్న ఘటన బుధవారం కోట ఆర్టీసీ సెంటర్‌లో జరిగింది. కోట ఆర్టీసీ బస్టాండ్ నుంచి వాకాడు డిపోకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు గాయాలయ్యాయి.

వైసీపీ శ్రేణులకు అండగా డిజిటల్ బుక్

బాలాయపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు డిజిటల్ బుక్ అండగా నిలుస్తుందని ఆ మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పిగిలాం కొత్త పాళెం గ్రామంలో డిజిటల్ బుక్‌పై అవగాహన కల్పిరచి పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాటూరు రామ తులసి, సర్వేపల్లి సురేష్, మల్లెల వెంకటేశ్వర్లు, వెంకట రమణారెడ్డి, నరేంద్ర, కార్తీక్ రెడ్డి, పెద్దశ్రీరాములు, చెన్నూరు మస్తాన్ పాల్గొన్నారు.

కోట: మండల పరిధిలోని విద్యానగర్ నెదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాభవన్‌లో వైసీపీ మండల అధ్యక్షుడు పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరించారు. వైసీపీ కార్యకర్తలకు ఏదైనా అన్యాయం జరిగినా, తప్పుడు కేసులు పెట్టినా డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాధాకృష్ణారెడ్డి, షనిల్‌రెడ్డి, సుధారెడ్డి, పాముల సురేంద్ర, విజయసారధిరెడ్డి, వెంకటకృష్ణయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం


ప్రతిజ్ఞన చేస్తున్న వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది

గూడూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణదానంతో సమానమని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా అన్నారు. బుధవారం ఆస్పత్రిలో రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా విపత్కర పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్న వారి ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. అపోహలు వీడి సామాజిక బాధ్యత భావించి రక్తదాతలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాజా, లక్ష్మీనారాయణ, మమూరి శ్యామ్ యాదవ్, పేటీటీ చంద్రనీల్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

దొరవారిసత్రం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని నెలబల్లి సమీపంలో జాతీయ రహదారిపై మోటారు సైకిల్ బోల్తా పడిన ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. వేణుంబాక గ్రామానికి చెందిన శీనయ్య, రియాజ్ నాయుడుపేట నుంచి మోటారు సైకిల్‌పై దొరవారిసత్రం వెళ్తుండగా అదుపుతప్పి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ గాయపడ్డారు. వారిని నాయుడుపేట ఆస్పత్రికి తరలించారు.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

రైలు నుంచి జారిపడి యువకుడి మృతి



మృతి చెందిన యువకుడు

తడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రైల్లో నుంచి జారిపడి ఓ యువకుడు మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు... బుధవారం మధ్యాహ్నం సమయంలో తడ రైల్వేస్టేషన్ రెండవ ప్లాట్‌ఫాం వద్దకు నెల్లూరు నుంచి చెన్నై వైపు వెళ్లే మెమో రైలు వచ్చి ఆగింది. ఆ సమయంలో సుమారు 35 సంవత్సరాల వయస్సు కలిగిన యువకుడు జారి రైలుకు ప్లాట్‌ఫాంకు మధ్యలో పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని రైల్వే అధికారులు 108 వాహనంలో సూళ్లూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆ యువకుడు వ్యక్తి మృతి చెందాడు. మృతుడి వద్ద ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదు. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా భావిస్తున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని రైల్వే జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు తెలిపారు.

పోలేరమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



పోలేరమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా సుబ్బారావుతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ

నాయుడుపేట టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద వెలసిన గ్రామదేవత పోలేరమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించారు. అధ్యక్షుడిగా నానాబాల సుబ్బారావు, సభ్యులుగా పి.నరోత్తమరెడ్డి, వి.మంజుల, ఎస్.బాబు, పి.సాయిశిరీషా, కె.సురేష్, బి.సుబ్బలక్ష్మి, ఆర్.హైమావతి, ఏవీఎస్ రవీంద్ర, సురేష్ ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎల్లవేళలా సముచితస్థానం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో రవికృష్ణ, జనసేన నేత ఉయ్యాల ప్రవీణ్‌కుమార్, టీడీపీ నాయకులు రఫీ, నెలవల రాజేష్, పెసల కిషోర్ బాబు, కట్టా రమణారెడ్డి, ధనంజయ, అవధానం సుధీర్, గూడూరు సుధీర్‌రెడ్డి, నారాయణ, రవి, జీవీఆర్ నాయుడు, మస్తాన్, దార్ల రాజేంద్ర పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ఊరట

ఓజిలి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయోత్పత్తులపై జీఎస్టీ తగ్గింపుతో రైతులకు భారీ ఊరట లభించిందని మండల వ్యవసాయాధికారి ఈఎస్ వరప్రసాద్ అన్నారు. సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్‌పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే నానో యూరియా, నానో డీఏపీ వాడకం వల్ల లాభాలను వివరించారు. కార్యక్రమంలో కుందాం సొసైటీ అధ్యక్షుడు పురుషోత్తంరాజు, టీడీపీ మండల కన్వీనరు గుజ్జలపూడి విజయ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పాడి వెంకట సుబ్బయ్య, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు రవీంద్రరెడ్డి, సుబ్రహ్మణ్యంరాజు, జయచంద్రారెడ్డి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవింతురే!

దేవుడికి మెట్టుగా మారిన కులశేఖరుడు



తిరుమల గర్భాలయం ముందుండే మెట్టుని కులశేఖర పడి అంటారు. కులశేఖరుడనే పరమ భక్తుడి కోరికను శ్రీనివాసుడు మన్నించడంతో ఈ మెట్టు ఏర్పడిందంటారు. 12 మంది ఆళ్వారులలో 7వ ఆళ్వారు కులశేఖరుడు. క్రీ.శ.725 కాలానికి చెందిన చేర వంశపు రాజు ఇతను. మహా వేదాంతి. విష్ణు భక్తుడు. శ్రీరాముడి ఆరాధకుడు. పురాణ ఘట్టాలు వింటూ ఆ పాత్రల్లో లీనమైపోయేవాడు. తనే ఆ పాత్రనని ఊహించుకునేవాడు. రాజ్యభోగాలను త్యజించి శ్రీరంగంలో పరివ్రాజకుడిగా జీవితాన్ని గడిపాడు. శ్రీవేంకటేశ్వరుడిలో ఐక్యం కావాలనే వాంఛతో ఉండేవాడు. పదకొండు పాశురాలతో స్వామిని కీర్తించాడు. ఈ క్షత్రియ జన్మ నాకు వద్దు. నీ పుష్కరిణిలో వాలే నీటికొంగనై పుట్టినా చాలు.. ఈ కొండవాగుల్లో ఈదే చేపపిల్లగా నైనా పుట్టించు స్వామీ అని వేడుకునేవాడు. కనీసం నీ గర్భాలయంలో తొలి మెట్టుగా అయినా ఉండనీ అని ఆయన చేసిన ప్రార్థనను మన్నించి స్వామి తథాస్తు అన్నాడని, ఆయనే మెట్టుగా మారడంతో కులశేఖర పడిగా అది ప్రసిద్ధి చెందిందని చెబుతారు. సంస్కృతంలో ఈయన 'ముకుందమాల' అనే స్తోత్రాన్ని రచించాడు.

- చిత్రం: సాగర్ గిన్నె



రథాన్ని లాగుతున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో సింఘాల్, సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు

మహారథంపై మహామూర్తి









శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మహారథోత్సవం నేత్రపర్వంగా సాగింది. భక్తిశ్రద్ధలతో భక్తులు రథాన్ని తాళ్లతో లాగగా.. భారీ బరువైన మహారథం చకచకా ముందుకు కదిలింది. రెండు గంటల్లోనే మహారథోత్సవం ముగిసింది. మహారథంలోని శ్రీభూ సమేత మలయప్పస్వామిని దర్శించుకుని భక్తులు ఆనందపరవశులయ్యారు. మహారథానికి భారీగా హాజరైన భక్తులు రాత్రి అశ్వవాహనంలోనూ పాల్గొనడంతో మాడవీధులు భక్తులతో కళకళలాడాయి.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

















నయనానందకరంగా నృత్య ప్రదర్శనలు

బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి శ్రీవారి అశ్వవాహన సేవలో నృత్యప్రదర్శనలు నయనానందకరంగా సాగాయి. తొమ్మిది రాష్ట్రాల నుంచి వచ్చిన 21 బృందాల్లోని 539 మంది కళాకారులు తమ ప్రదర్శన ద్వారా భారతీయ సాంస్కృతిక సమైక్యతను చాటి చెప్పారు. ఆశ్వారూఢనం, కలియుగ వేంకటేశ్వర వైభవం, మోహినీ ఘట్టం, శాస్త్రీయ నృత్యాలు, గౌడీయ నృత్యం, కథక్ నృత్యాలు అలరించాయి. ఆండాల్ పాశురాలు వంటి రూపకాలు, జగన్నాథ రథయాత్ర ఉత్సవ నేపథ్య ప్రదర్శనలు భక్తిపారవశ్యాన్ని కలింగించాయి.

- తిరుమల(కల్చరల్), ఆంధ్రజ్యోతి

శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలోని 9 షెడ్లు సర్వదర్శన భక్తులతో నిండిపోయాయి. క్యూలైన్ శిలాతోరణం సర్కిల్ వరకు వ్యాపించింది. వైకుంఠంక్యూకాంప్లెక్స్1లో 5కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులువేచి ఉన్నారు.

సోమవారం హుండీ ఆదాయం: రూ.3.77 కోట్లు
మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 73,275
తలనీలాలు సమర్పించినవారు: 21,973

అశ్వవాహన సేవలో..

బుధవారం రాత్రి జరిగిన అశ్వవాహనసేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రాజశేఖర్‌రావు, జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి పాల్గొన్నారు. వాహనసేవ ప్రారంభ సమయంలో వీరు మలయప్పను దర్శించుకున్నారు.



ఆలయం వద్ద జస్టిస్ రాజశేఖర్‌రావు, జస్టిస్ చక్రవర్తి

దుర్గమ్మకు టీటీడీ పట్టువస్త్రాల సమర్పణ

తిరుమల(కల్చరల్), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు బుధవారం టీటీడీ తరఫున పట్టువస్త్రాలను పాలక మండలి సభ్యులు సుచిత్ర ఎల్లా, నన్నపనేని సదాశివరావు, టి.జానకిదేవి, ఎ.రంగశ్రీ సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు





జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ - శివాణి నగరం

తిరుమల, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని బుధవారం గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్, మాజీ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, సినీ నటి శివాణి నగరం దర్శించుకున్నారు. 'లిటిల్ హార్ట్స్‌ను ఆదరించిన అందరికీ ధన్యవాదాలు. త్వరలో 'హే భగవాన్' చిత్రం విడుదల కానుంది'అని శివాణి తెలిపారు.

కారు బోల్తా పడి వెదురుకుప్పంవాసి మృతి

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ చిగురువాడ సమీపాన కారు బోల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. సీఐ చిన్నగోవిందు కథనం మేరకు..చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం కిచ్చమామానాయుడుపల్లికి చెందిన కంకలపాటి మురళి(44) కుటుంబం తిరుపతిలోని ఉంటోంది. ఇతడికి ఇద్దరు పిల్లలు. కార్వేటినగరంలో కిరాణా షాపు ఉంది. రోజూ పనులు ముగించుకుని కారులో తిరుపతికి వచ్చి వెళ్లే వారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి తిరుపతికి వస్తుండగా చిగురువాడ వద్ద స్వర్ణముఖి నది బ్రిడ్జిపై వంతెన దాటే సమయంలో టైరు పంక్చరై కారు బోల్తా పడింది. స్థానికులు గుర్తించి క్షతగాత్రుడిని రుయాకు తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య లత ఫిర్యాదు మేరకు ఎస్ఐ షేక్ షావలి కేసు నమోదు చేశారు.



మృతి చెందిన మురళి

రోజంతా పవిత్ర ఘడియలే

- ఎప్పుడైనా పుష్కరణ స్నానం చేయొచ్చన్న ఈవో



పుష్కరిణి వద్ద ఏర్పాట్లపై సూచనలిస్తున్న ఏకే సింఘాల్

తిరుమల, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): 'గురువారమంతా పవిత్ర ఘడియలే. ఎప్పుడైనా శ్రీవారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించొచ్చు. భక్తులు సంయమనంతో వ్యవహరించాలి'అని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ సూచించారు. గురువారం ఉదయం జరిగే చక్రస్నానానికి సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఆయన జేఈవో వి.వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణతో కలిసి పరిశీలించారు. వెయ్యి మంది పోలీసులు, 1300 మంది టీటీడీ విజిలెన్స్‌తో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ఈతగాళ్లు, బోటును అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. కాగా, ఉదయం 6 నుంచి 9 గంటల వరకు వరాహస్వామి ఆలయం వద్ద పుష్కరిణిలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామికి, చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనాన్ని నిర్వహిస్తారు. ఆ తర్వాత చక్రత్తాళ్వారు సహా అర్చకులు మూడు మునకలు వేసి చక్రస్నానం ముగుస్తుంది. భక్తుల కోసం పుష్కరిణిలో గ్యాలరీలు, స్నానఘట్టాలు ఏర్పాటు చేశారు.

ఆల్ ది బెస్ట్

- అంకితభావంతో పని చేయండి
- కొత్త టీచర్లకు ఎమ్మెల్యే సన్మానం



ఎంపికైన ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే

పుత్తూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): నగరి నియోజకవర్గం నుంచి డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన వారికి ఆల్‌ది బెస్ట్ చెబుతూ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సన్మానించారు. గౌరవప్రదమైన వృత్తిలో ప్రవేశిస్తున్న వాళ్లందరూ అంకిత భావంతో పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలోని 109 మంది ఉపాధ్యాయులను కుటుంబాల సహా బుధవారం పుత్తూరులో ఆయన సన్మానించారు. తానూ ఉపాధ్యాయ కుటుంబం నుంచి వచ్చానని గుర్తు చేశారు. మెగా డీఎస్సీని నిర్వహించి ఎన్నికల వాగ్దానాన్ని తమ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. టీడీపీ నాయకులు గణేష్, యుగంధర్, ఏలుమలై, షణ్ముగం రెడ్డి, భాస్కరరెడ్డి, జనసేన నాయకుడు మహేష్, డీవైఈవో మహేష్, మున్సిపల్ కమిషనర్ మంజునాథ గౌడ, ఐదు మండలాల ఎంఈవోలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు కింద పడి వ్యక్తి మృతి



మృతిచెందిన రఘు

పాకాల, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పాకాల మండలం దామలచెరువు హైస్కూల్ గేట్ సమీపాన బుధవారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్సు ఢీకొని మొగరాల పంచాయతీ కృష్ణాపురం దళితవాడకు చెందిన ఐ.రఘు (63) మృతిచెందారు. ఈయన రోడ్డు దాటుతుండగా చిత్తూరు నుంచి పీలేరు వెళ్తున్నఆర్టీసీ బస్సు ఢీకొంది. సీఐ సుదర్శన ప్రసాద్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

27న నిధి ఆప్‌కే నికత్

తిరుపతి(కల్చరల్), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రతి నెలా 27వ తేదీన నిధి ఆప్‌కే నికత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తిరుపతి ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ సతీష్‌కుమార్ బుధవారం తెలిపారు. ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లు, చందాదారులకు నిరంతరం అందుబాటులో ఉండాలనే లక్ష్యంలో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కడప ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ సంస్థ కమిషనర్ సి.రవితేజకుమార్‌రెడ్డి, తిరుపతి ప్రావిడెంట్ ఫండ్ సంస్థ సహాయ కమిషనర్ పి.వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

5న బెంగళూరు, హైదరాబాదుకు అదనపు సర్వీసులు

తిరుపతి(ఆర్టీసీ),అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): దసరా సెలవులనంతరం తిరుగు ప్రయాణమయ్యే వారి కోసం ఈనెల 5న బెంగళూరుకు 20, హైదరాబాదుకు 5 బస్సులు అదనంగా నడపాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు డిప్యూటీ సీటీఎం విశ్వనాథం ఆన్‌లైన్ బుకింగ్ ఓపెన్ చేయించారు.

పోలీసుల అదుపులో అంతర్రాష్ట్ర మహిళా ముఠా!

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మాయమాటలతో వినియోగదారులను బురిడీ కొట్టించి బంగారు నగలు, మొబైల్ ఫోన్లు అపహరించే అంతర్రాష్ట్ర మహిళా ముఠాను బుధవారం తిరుపతి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.. పోలీసు అధికారులకు అందిన సమాచారం మేరకు తిరుపతి ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో మఫ్టీలో పోలీసుల బృందాలతో నిఘా ఉంచారు. ఆర్టీసీ బస్టాండులో అనుమానాస్పద రీతిలో తిరుగుతున్న దాదాపు నలుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. ప్రయాణికులు బస్సు ఎక్కు సమయంలో రద్దీచూసి బంగారు నగలు, మొబైల్ ఫోన్లు కొట్టేస్తున్నారు. ఇప్పటి వరకు నెల్లూరు, విజయవాడ, తిరుపతి, కడప, ఒంగోలు వంటి ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం.

ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలమై ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ నాగార్జునరెడ్డి కథనం మేరకు..అలిపిరి పరిధిలోని ఎస్‌బీఐ కాలనీకి చెందిన కె.లోకేష్(20) బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. నగరానికి చెందిన ఓ యువతి ప్రేమలో పడ్డాడు. కొంత కాలంగా వీరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. ఈ క్రమంలో బుధవారం ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకున్నాడు. లోకేష్ తల్లి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు.

తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు

ఏడుగురు నిందితుల అరెస్టు ● 241 గ్రాముల బంగారు, 1.5 కిలోల వెండి వస్తువులు స్వాధీనం



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు నగలు, వెండి వస్తువులు

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఏడుగురిని తిరుచానూరు పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఎంఆర్‌పల్లె పోలీసు స్టేషన్‌లో బుధవారం ఈ వివరాలను అదనపు ఎస్పీ రవిమనోహరాచ్చారి మీడియాకు వెల్లడించారు. 'పశ్చిమగోదావరి జిల్లా లక్కవరానికి చెందిన తోట శివకుమార్, తోట వరలక్ష్మి, వెంకటేష్(తిరుపతి), అజీజ్(కడప), దేవి(రైల్వే కోడూరు మండలం మాధవరంపాడు), గాయత్రిదేవి(అనకాపల్లి), రాధాకృష్ణ(అశ్వరావుపేట) ముఠాగా ఏర్పడ్డారు. తిరుపతి, కడప, చుట్టు పక్కల జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. పగటిపూట తాళాలు వేసున్న ఇళ్లను గమనించి.. రాత్రికి దొంగతనం చేసేవారు. ఇలా సెప్టెంబరు10న అర్ధరాత్రి దాటాక మంగళం తుడా క్వార్టర్సులో గోవిందరాజులు ఇంటి తాళం పగుల కొట్టి బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు అపహరించుకుపోయారు. డీఎస్పీ ప్రసాద్ నేతృత్వంలో సీఐ సునీల్‌కుమార్, ఎస్ఐలు జగన్నాథరెడ్డి, అరుణ, సాయినాథ చౌదరి, సిబ్బంది బృందాలుగా పాత నేరస్తుల కోసం సాంకేతిక ఆధారాలతో గాలించి నిందితులను గుర్తించారు. బుధవారం మంగళం ఆర్టీవో కార్యాలయ సమీపంలో వారిని అదుపులోకి తీసుకున్నారు. 241 గ్రాముల బంగారు నగలు, 1.5 కిలోల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు' అని ఏఎస్పీ వివరించారు. వీరిపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు.

పీహెచ్‌సీ వైద్యుల సమ్మెబాట

- ప్రత్యామ్నాయంగా ఎస్వీఎంసీ వైద్యులతో విధులు



తిరుపతి(వైద్యం), అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఏపీపీహెచ్‌సీడీఏ ఆధ్వర్యంలో జిల్లాలోని 58 పీహెచ్‌సీల పరిధిలోని వైద్యులు బుధవారం సమ్మెబాట పట్టారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. 20 శాతం సర్వీసు, పీజీ రిజర్వేషన్‌ను అన్ని బ్రాంచులకు వర్తింపజేయాలని, నోషనల్ ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలని, పని గంటలు, స్థిరమైన వారాంతపు సెలవులకు జాబ్‌చార్ట్ అమలు చేయాలని పీహెచ్‌సీ వైద్యుల సంఘం నేత హరికృష్ణ కోరారు. వీటిని నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ క్రమంలో రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. ఎస్వీ వైద్య కళాశాల నుంచి 58 మంది వైద్యులను పీహెచ్‌సీలకు పంపినట్లు డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ తెలిపారు. సమ్మె ముగిసే వరకు వీరు విధుల్లో ఉంటారన్నారు.